
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
గురువారం,17 ఆగస్టు 2017 | 16



భూగర్భ జలాలను పెంపొందించడం కోసం చేపట్టిన నీరు- ప్రగతి పనులు జన్మభూమి కమిటీలతో పాటు జలవనరుల శాఖ అధికారులకు సిరులు కురిపిస్తున్నాయి. పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన ఇంజనీర్లు పర్సంటేజీల మత్తులో జోగుతు న్నారు. ఫలితంగా ప్రభుత్వం ఖర్చుచేస్తోన్న కోట్లాది రూపాయలు మట్టిపాలవుతున్నాయి.



గుడిపాల మండలంలో వర్షంతో కోతకు గురైన ఓ చెరువు కట్ట



పూతలపట్టులో వర్షపు నీటితో కోసుకుపోయిన చెరువుకట్ట

# కోట్ల నిధులు మట్టిపాలు!

- ‘మట్టి’ కొట్టుకుపోతున్న నీరు-ప్రగతి పనులు
- పర్సంటేజీలతో కునారిల్లుతోన్న ప్రమాణాలు
- మచ్చుకైనా కనిపించని ట్రెంచ్ కటింగ్ పనులు
- మంత్రి అమరనాథరెడ్డి ఆదేశాలూ బేఖాతరు
- ఆక్రమణలతో కుంచించుకుపోతున్న చెరువులు
- పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు
- సమాచారమిస్తే చర్యలు తీసుకుంటామన్న ఎస్ఈ

వివరాలు 7 లో..

## నేత్రపర్వంగా స్కంధుడి తెప్పోత్సవం

16



విశేషాలంకరణలో వళ్లి దేవసేన సమేత కుమారస్వామి

## స్తంభించిన గ్రామీణ తపాలా

సమ్మెలోకి 2184మంది డాక్ సేవక్స్

ఉత్తరాల బట్వాడాకు అంతరాయం

6

## మండల గోదాముల్లో ఇక ఈ-పాస్

భూ తగాదాకు

## రైతు బలి

సరిగా స్పందించని పోలీసుల వైఖరే కారణమన్న బాధితులు

టేకుమంద, బలిజపల్లెల్లో ఉద్రిక్తత

- వివరాలు 3వ పేజీలో -



## తిరుమలలో ఉట్లోత్సాహం

తిలకించేందుకు తిరువీధుల్లో ఊరేగిన మలయప్ప, కృష్ణస్వాములు

- మెయిన్ లో

## రూ.22 కోట్లతో తిరువేంకటపథం

జోరుగా మూడో దశ రింగ్ రోడ్డు పనులు

ఏడాదిన్నర కాలంలో రహదారి నిర్మాణం

తిరుమలలో తగ్గనున్న ట్రాఫిక్ సమస్య

వివరాలు 15లో..

గోగర్భం జలాశయం వద్ద రింగు రోడ్డు పనులు



## ఎక్కడెక్కడినుంచో పలకరింపులు...

# పరామర్శలు

ఆంధ్రజ్యోతి కథనంపై టి.సి.రాజన్ సంతోషం



స్వాతంత్ర్య దినోత్సవాల్లో టీసీ రాజన్ కు మెమొంటో అందజేస్తున్న సీఎం చంద్రబాబు

**ఆంధ్రజ్యోతి - చిత్తూరు:** ఆంధ్రజ్యోతి దినపత్రికలో తన అనుభవాలతో కూడిన ఇంటర్వ్యూ ప్రచురితం కావడంతో ఎక్కడెక్కడి నుంచీ తనకు అసంఖ్యాకంగా పలకరింపులు, పరామర్శలు వస్తున్నాయని స్వాతంత్ర సమరయోధుడు, పలమనేరు మాజీ ఎమ్మెల్యే టి.సి.రాజన్ సంతోషం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లె, చిత్తూరు కేంద్రాలుగా జాతీయోద్యమంలో పాల్గొన్న తానే దారు చిన రాజన్ జ్ఞాపకాలను 'మనకాలం వీరుడు' శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనంగా ప్రచురించిన సంగతి తెలిసిందే. అందులో ఆయన చిరునామాను వివరిస్తూ, మొబైల్ నంబరు పేర్కొంటూ బాధ్యత కలిగిన పౌరులు ఆయన్ను పలకరించి, అభినందనలు తెలపాలంటూ ఆంధ్రజ్యోతి పిలుపునిచ్చింది. ఆ కథనం చదివిన ఎందరో తనకు ఫోన్ చేసి మాట్లాడారని బుధవారం బెంగుళూరు నుంచీ టి.సి.రాజన్ ఆంధ్రజ్యోతికి సమాచారమిచ్చారు. కథనం వెలువడిన రోజు నుంచీ తనకు అసంఖ్యాకంగా ఫోన్ కాల్స్ వస్తున్నాయని వివరించారు. తమిళనాడు, కర్ణాటకల నుంచే కాకుండా ఒడిశా రాష్ట్రం నుంచీ కూడా కాల్స్ వస్తున్నాయన్నారు. మీరు ఎక్కడ వుంటున్నారు? ఎలా కలవాలి? అని పలువురు అడుగుతున్నారని, ఎలా వున్నారంటూ మరికొందరు పరామర్శిస్తున్నారని చెప్పారు. మాట్లాడిన వారంతా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నందుకు తనను అభినందించారని చెప్పుకొచ్చారు. ఎప్పుడో 80 ఏళ్ళ కిందటి... 1930, 1940వ దశకాల నాటి తన అనుభవాల తాలూకూ జ్ఞాపకాలను సమాజానికి తెలియజేసినందుకు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

తిరుపతిలో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమంత్రినుంచి సన్మానమందుకున్న సందర్భంగా ఈ వయసులోనూ చాలా ఆరోగ్యంగా, చురుగ్గా వున్నారంటూ తనను చంద్రబాబు అభినందించారని తెలిపారు.

## ఒకటినుంచి పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాలు

### ఆర్డీవో జోక్యంతో అంగీకరించిన ధర్మకర్తల మండలి



ఉత్సవాలపై ఆర్డీవో కోదండరామిరెడ్డి సమీక్ష

**వెదురుకుప్పం:** పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాలకు ముహూర్తం కుదిరింది.సెప్టెంబరు ఒకటో తేదీన ధ్వజారోహణంతో ప్రారంభించడానికి ధర్మకర్తల మండలి, గ్రామపెద్దలు అధికారుల సమక్షంలో బుధవారం అంగీకరించారు. బుధవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి సమక్షంలో సమావేశం జరిగింది. పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాల్లో గత ఏడాది కులవివక్ష విషయమై వివాదం చెలరేగిన నేపథ్యంలో ఇటీవల కలెక్టర్ ప్రద్యుమ్న సమక్షంలో పచ్చికాపల్లం మహాభారత ఉత్సవ కమిటీ, కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీతో కలసి శాంతి చర్చలు జరిపి కుల వివక్ష లేకుండా ఉత్సవాలు జరిపించడానికి ఒప్పించారు. అయితే ఉత్సవాల నిర్వహణకు అయ్యే ఖర్చులు భరించలేక, స్థానికుల సహకారం కొరవడడంతో ఈ ఏడాది ఉత్సవాలను నిర్వహించలేమని ధర్మకర్త మండలి చేతులెత్తేసింది.కాగా, బుధవారం చిత్తూరు ఆర్డీవో సమక్షంలో పచ్చికాపల్లం మహాభారత ధర్మకర్తల మండలి, పచ్చికాపల్లం గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మహాభారత ఉత్సవాలను జరిపించడానికి ధర్మకర్త మునిరత్నంరెడ్డి, కార్యనిర్వాహకులు బి.గోవర్ధనరెడ్డి, భీమశంకరరెడ్డి, ఎస్.నాగరాజారెడ్డి, నరేష్‌రెడ్డి, గోవిందరెడ్డి తదితరులు అంగీకరించారు.ఒకటో తేదీన ధ్వజారోహణం, 10న అగ్నిగుండ ప్రవేశం, 11న ద్రౌపదీదేవికి పొంగళ్లతో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అదనపు పోలీసు బలగాలను, ప్రధాన కూడళ్లు, ద్రౌపదీ ఆలయ ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు, ధర్మకర్త కోరారు.డీఎస్పీలు నాగభూషణం, శంకర్, సీఐలు మోహన్, మల్లికార్జున, ఎస్ఐ రామకృష్ణ, చిత్తూరు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలను బీజేపీ మోసం చేసింది

### ఆర్ఆర్ఎస్ అధ్యక్షుడు కుంచం



రాయలసీమ పొలికేక గోడపత్రికలను విడుదల చేస్తున్న ఆర్ఆర్ఎస్ నేతలు

**తిరుపతి (అన్నారావుసర్కిల్):** ప్రత్యేక హో దా విషయంలో బీజేపీ మాట తప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోం దని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుం చం వెంకటసుబ్బారెడ్డి అ న్నారు. ఆ మేరకు తిరుపతిలోని ఆర్ఆర్ఎస్ కార్యాలయంలో ఆయన బుధవారం రాయలసీమ పొలికేక గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అక్టోబరు 26వ తేదీ కర్నూలులో పొలికేక పేరుతో మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమ వెనుకబాటుతనాన్ని గుర్తుచేస్తూ ప్రత్యేక రాష్ట్రానికి మద్దతు పలకాలని తాము ఎన్నిమార్లు లేఖలు పంపినా బీజేపీ అధినేతలు జవాబు చెప్పలేదన్నారు. ఇప్పటికే నవ్యాంధ్రకు ప్రత్యేక హోదాపై బీజేపీ మాట మార్చిందన్నారు. అయినా పధానికి తిరిగి లేఖ పంపుతున్నామన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చిన్నరాష్ట్రాల ఏర్పా టుకై చర్చ జరగాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సమితి నేతలు శివుడు, గంగిరెడ్డి, మణికంఠ, శీను, వేంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

# భాషాపండితుల కౌన్సెలింగ్‌కు వర్షం దెబ్బ

### సాయంత్రం 5గంటలకు ప్రారంభం, రాత్రి 8 గంటలకు పూర్తి ● నేడు 440మంది తెలుగు పండితులకు బదిలీలు



పీసీఆర్ హైస్కూల్లో నిలిచిన వర్షపు నీటి పక్కనే టీచర్లు

**చిత్తూరు సిటీ:** బుధవారం చిత్తూరులో జరిగిన భాషాపండితుల కౌన్సెలింగ్‌కు వర్షం అడ్డుపడింది. మధ్యాహ్నం రెండు గంటలకల్లా పీసీఆర్ హైస్కూల్‌కు హాజరు కావాలని విద్యాశాఖ అధికారులు సూచించడంతో అంతా చేరుకున్న కొంతసేపటికే వర్షం ప్రారంభమైంది. దీంతో ఆ స్కూల్లో వున్న తరగతి గదుల్లో తలదాచుకున్నారు. వర్షం ఆగిన తర్వాత కౌన్సెలింగ్ సెంటరుకు చేరుకోగా అమరావతి నుంచి విడుదల కావాల్సిన సీనియారిటీ జాబితా ఆలస్యమయ్యింది. సాయంత్రం 5 గంటలకు జాబితా విడుదల కావడంతో కౌన్సెలింగ్‌ను చేపట్టారు. తొలుత ముగ్గురు ఉర్దూ పండితులకు ఆ తర్వాత 16 మంది తమిళ భాషాపండితులకు కౌన్సెలింగ్‌ను చేపట్టారు. ఆ తర్వాత 237 మంది హింది భాషా పండితులకు ప్రారంభించి రాత్రి 8 గంటలకు పూర్తి చేశారు. చిత్తూరులోని పీసీఆర్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లాలోని మిగిలిన 440 మంది తెలుగు భాషాపండితులకు బదిలీల కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతామని వివరించారు. దీనికి సంబంధించిన సీనియారిటీ జాబితాకు చెందిన అభ్యంతరాలేవైనావుంటే ఉదయం 10గంటల లోగా డీఈవోకు అప్పీలు చేసుకోవచ్చన్నారు.తరువాత వచ్చే అప్పీళ్ళు పరిశీలించబడవన్నారు.

# అనుకూల బదిలీల కోసం పైరవీలు

### 8 ఏళ్ళు పూర్తయినా కౌన్సెలింగ్‌కు నలుగురు గైర్హాజరు

**చిత్తూరు సిటీ:** టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ఒకవైపు పూర్తయిందో లేదో అపుడే తమకు అనుకూలమైన ప్రాంతాల్లో పోస్టింగులను ఇప్పించుకునేందుకు ఇద్దరు యూనియన్ నేతలు పైరవీలను ప్రారంభించారు. లెఫ్ట్‌ఓవర్ వేకన్సీలో వున్న ఆ ఇద్దరు మరో ఇద్దరు అనుచరులతో కలసి బుధవారం సాయంత్రం పీసీఆర్ హైస్కూలు వద్ద విద్యాశాఖ అధికారులను కలిశారు. వారం రోజుల క్రితం ఫిజికల్ సైన్సు, బయలాజికల్ సైన్సుకు చెందిన స్కూల్ అసిస్టెంట్లకు బదిలీల కౌన్సెలింగ్ జరిగింది. అయితే ఈ కౌన్సెలింగ్‌లో ఒకే పాఠశాలలో 8 ఏళ్లకు పైబడి న సర్వీసున్న టీచర్లు విధిగా కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సివున్నప్పటికీ తిరుపతి, పుత్తూరు డివిజన్లకు చెందిన ఇద్దరు యూనియన్ నాయకులు, వారి అనుచరులిద్దరు గైర్హాజరయ్యారు. దీంతో ఆ నలుగురు ఆటోమెటిక్‌గా లెఫ్ట్‌ఓవర్ వేకన్సీలోకెళ్లారు. వారం రోజుల పాటు మౌనంగా వుండిన ఈ నేతలు అనుకూలమైన తిరుపతి, పుత్తూరు ప్రాంతాల పరిధిలో వున్న ఖాళీల్లో పోస్టింగులను ఇప్పించుకునేందుకు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.మామూలుగా అయితే లెఫ్టోవర్ వేకన్సీలోకెళ్ళిన టీచర్లకు పనిష్మెంట్ ప్రాంతాలకు మ్యాన్యువల్‌గా బదిలీ చేయాల్సివుంటుంది.అయితే ఆ నలుగురు రాయకీయ పలుకుబడితో విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి చేయిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ విషయమై ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్‌ను సంప్రదించగా కొందరు తనను కలిసిన మాట వాస్తవమేనని, అయినంత మాత్రాన వారుకోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేయడం కుదరదన్నారు.దీనిపై ఎవరికీ అనుమానాలొద్దన్నారు.

## అదుపు తప్పి త్రిచక్రవాహనం బోల్తా

### భార్యాభర్తలకు తీవ్రగాయాలు



విషమ పరిస్థితిలో శివన్న

**మదనపల్లె అర్బన్:** ఓ త్రీవీలర్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో భర్త పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు రెఫర్ చేశారు. కర్ణాటక రాష్ట్రం రాయల్‌పాడు సమీపంలోని లక్ష్మీపురానికి చెందిన శివన్న(30), అతడి భార్య కవిత(27) ఇద్దరూ వికలాంగులే. ఈక్రమంలో శివన్న స్థానిక ఓ పెట్రోల్‌బంకులో క్యాషియర్‌గా, కవిత అంగన్ వాడీ టీచర్‌గా పనిచేస్తోంది. భార్యాభర్తలు బుధవారం మదనపల్లెలో జరుగుతున్న తమ బంధువుల వివాహానికి హోండా యాక్టీవ(మూడు చక్రాల బండి)లో వచ్చారు. వివాహం అనంతరం వారు తిరిగి అదే వాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. కాగా మార్గమధ్యలో మదనపల్లె మండలం చీకిలబైలు సమీపంలోని ఓ మలుపులో వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన బోల్తాపడింది. ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడి వైద్యులు బాధితులకు మెరుగైన చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో శివన్న పరిస్థితి విషమంగా మారడంతో బెంగళూరుకు రెఫర్ చేశారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## పోగొట్టుకున్న నగదు బ్యాగు అప్పగింత



బాధితుడికి నగదు తిరిగి ఇస్తున్న ఆర్టీసీ అధికారులు

**చిత్తూరు లీగల్:** బస్టాండ్‌లో నగదు బ్యాగ్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి ఆర్టీసీ అధికారులు తిరిగి అప్పగించి తమ విధి నిర్వహణను చాటుకున్నారు. హైదరాబాద్‌కు చెంది న అబ్దుల్ హఫీజ్ చిత్తూరులో వున్న తమ బంధువుల ఇంటికి వెళ్ళేందుకు బుధవారం నగరంలోని టూ డిపో బస్టాండ్‌లో దిగాడు. తన లగేజీలో నగదు వున్న బ్యాగ్‌ను బస్టాండ్‌లో వదిలేసి మిగిలిన సామానుతో ఆటోలో వెళ్ళిపోయాడు. బ్యాగ్ ఎవరో వదిలిపెట్టి వెళ్ళారని ప్రయాణికులు అక్కడే వున్న కంట్రోలర్ నాగరాజ దృష్టికి తీసుకెళ్ళారు. కంట్రోలర్ బ్యాగ్‌ను సెక్యూరిటీ గది వద్దకు తీసుకెళ్ళగా అంతలో అబ్దుల్ హఫీజ్ వచ్చి పొరపాటున తాను బ్యాగ్ వదిలిపెట్టి వెళ్ళిపోయానని, అందులో రూ.24 వేలు నగదు వుందని చెప్పడంతో అధికారులు పూర్తి సమాచారం తెలుసుకుని నగదు ఉన్న బ్యాగ్‌ను అతనికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సెక్యూరిటీ గార్డ్ శ్రీనివాసులు రెడ్డి, హోంగార్డులు చంద్ర, పయణి, రవికుమార్, బాలాజీనాయుడు పాల్గొన్నారు.

# టేకుమందలో రైతు కుటుంబంపై దాడి

## ఒకరి మృతి ● నలుగురికి తీవ్ర గాయాలు

**బంగారుపాళ్యం :** మండలంలోని టేకుమంద గ్రామ సమీపంలో భూ తగాదా చోటుచేసుకుంది. ఓ వర్గం వారు మరో వర్గంపై దాడి చేయగా ఓ రైతు మృతి చెంది, నలుగురు కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు బాధితులు బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించుకుని బంగారుపాళ్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ఫిర్యాదును తీసుకోక అలసత్వం వహించారు. దీంతో ప్రత్యర్థులు సాయంత్రం మరోసారి మరణాయుధాలతో దాడిచేసి కొట్టి తీవ్రంగా గాయపరచి హత్యకు పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం మేరక ... టేకుమందకు చెందిన రైతు శ్రీరాములు, రాణెమ్మ దంపతులకు ఆ గ్రామ సమీపంలో వ్యవసాయ భూమి ఉంది. ఆభూమి పక్కనే బలిజపల్లెకు చెందిన చకో్త్రయ్య, అతని వర్గానికి చెందిన తులసీరామ్, వాసు, కోదండయ్య, సురేష్,అంజిలకు వ్యవసాయ భూమి ఉంది. ఏడాదిగా వీరి మధ్య భూ తగాదాలు చోటు ఉన్నాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం పొలంవద్దకు వెళ్లిన రాణెమ్మ(45), కుమార్తె భాను (22)ను చకో్త్రయ్యతో పాటు ఆయన వర్గీయులు దాడి చేసి తీవ్రంగా కొట్టి గాయపరిచారు. గాయపడిన వారిని కుటుంబ సభ్యులు బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అనంతరం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడి విషయమై బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్X లో బాధితులు ఫిర్యాదు చేయగా మీరు చికిత్సలు చేయించుకు రండి.. పెద్ద మనుషుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి వారిని పంపివేసినట్లు బాధితులు వాపోయారు. తిరిగి సాయంత్రం శ్రీరాములు, కుమార్తె ఝాన్సీ (24), సమీప బంధువు మునిరెడ్డితో కలసి పొలం వద్దకు వెళ్తుండగా చకో్త్రయ వర్గీయులు మోటారు సైకిళ్లపై వెంబడించి రోడ్డుపై కత్తులు, కర్రలు, ఇనుపరాడ్లు తదితర మారణాయుధాలతో దాడి చేసి కొట్టి తీవ్రంగా గాయపరిచారు. గమనించిన గ్రామస్థులు తీవ్రంగా గాయపడిన వారిని బంగారుపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రీరాములు మృతి చెందాడు. మునిరెడ్డి పరిస్థితి విషమంగా ఉండగా చిత్తూరుకు తరలించారు. దీంతో ఇరు గ్రామాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే మరోసారి దాడి జరిగి తన తండ్రి ప్రాణాలు కోల్పోయే వాడు కాదని దాడిలో తీవ్రంగా గాయపడిన ఝాన్సీ విలపించింది.

మృతి చెందిన శ్రీరాములుకు ముగ్గురు అవివాహితులైన కుమార్తెలున్నారని, ఎంతో సౌమ్యుడిగా, వివాదరహితుడిగా ఉన్న శ్రీరాములు మృతి చెందడం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




మృతి చెందిన రైతు శ్రీరాములు - గాయపడ్డ శ్రీరాములు కుమార్తె

## చిన్నారుల వైద్యం కోసం

# టీడీపీ నేతల ఆర్థికసాయం



చిన్నారుల తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

**బైరెడ్డిపల్లె :** అచేతన స్థితిలో ఉన్న చిన్నారులను ఆదుకోవడానికి, వారికి వైద్యం చేయించడానికి టీడీపీ నాయకులు ముందుకొచ్చారు. బైరెడ్డిపల్లెలోని టైలర్ ఆనంద్ కుమారులు సాయిహేమంతX (7), దినేష్‌కుమార్ (2) పుట్టకతో మెదడు, నరాలకు సంబంధించి వ్యాధితో బాధపడుతున్న వైనంపై ఈ నెల 14న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్ గౌడు చొరవతో టీడీపీ నాయకులు స్పందించి రూ.23 వేలు ఆర్థిక సాయాన్ని బుధవారం చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. చిన్నారుల సమస్యను మంత్రి అమరనాథరెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా తగిన వైద్య సదుపాయం అందించడానికి కృషి చేస్తామని కిషోర్‌గౌడు హామీ ఇచ్చారు.

## రూ.2లక్షల టపాసుల స్వాధీనం

### ముగ్గురు వ్యాపారులపై కేసు

**మదనపల్లె అర్బన్:** ఓ గదిలో అక్రమంగా నిల్వవుంచిన రూ.2లక్షల విలువ చేసే టపాకాయలను స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యాపారులపై పేలుడు పదార్థాల నివారణ చట్టం కింద కేసునమోదు చేసినట్లు మదనపల్లె రూరల్ ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు. బసినికొండ- పుంగనూరురోడ్డులోని ఓ షాపింగ్ కాంప్లెక్స్ గదిలో టపాకాయల నిల్వలు ఉన్నట్లు బుధవారం రూరల్ పోలీసులకు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించామన్నారు. దీంతో వ్యాపారులు రాజేంద్ర, సిద్దప్ప, కిరణ్‌కుమార్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రాములవారి ఊరేగింపులో విషాదం

# విద్యుదాఘాతంతో యువకుడి మృతి

**పుంగనూరు రూరల్:** విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌడేపల్లె మండలంలో మంగళవారం రాత్రి జరిగింది. మండలంలోని ఏ.కొత్తకోట పంచాయతీ ఎస్.అగ్రహారానికి చెందిన వెంకటప్ప కుమారుడు రెడ్డెప్ప(35) కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. మంగళవారం రాత్రి గ్రామంలో రాములవారిని ఊరేగించడానికి పుష్పపల్లకి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ క్రమంలో రెడ్డెప్ప స్వామివారి ఊరేగింపులో వెళుతుండగా పుష్పపల్లకికి ఏర్పాటు చేసిన విద్యుతు వైర్ తెగి కిందపడింది. ఇది గమనించని రెడ్డెప్ప వైరుపై కాలు పెట్టడంతో విద్యుతX షాక్ తగిలింది. గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.



మృతి చెందిన రెడ్డెప్ప

## బేస్‌బాల్ జట్టుకు ఎంపికైన బిఎన్ఆర్‌పేట విద్యార్థులు

**చిత్తూరు కల్చరల్:** రాష్ట్ర బేస్‌బాల్ సబ్ జూనియర్ జట్టుకు బిఎన్ఆర్ పేట పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం మురళీక్రిష్ణ తెలిపారు.. ఎంపికైన విద్యార్థుల వివరాలు... లోకేష్, సంజయ్, ఎం.సంజయ్, కె.సంజయ్, సందీప్, జీవా, బాలికల జట్టు వివరాలు... కోకిల, అనురాధ, రేఖ, సౌమ్య, ఐశ్వర్య ఎంపికయ్యారు. వీరు ఈ నెల 18 నుంచి 20 వరకు జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



బేస్‌బాల్ విద్యార్థులతో హెచ్ఎం మురళీకృష్ణ

## పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలి : గౌనివారి

**పూతలపట్టు:** పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు కోరారు. బుధవారం మధ్యాహ్నం పూతలపట్టు హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు కోడిగుడ్డును కూడా ప్రభుత్వమే సరఫరా చేస్తోందన్నారు. వారంలో మూడు గుడ్లను పిల్లలకు వండిపెట్టాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతను పాటించాలని, ఈ నాణ్యతను పరిశీలించాల్సిన బాధ్యత టీచర్లదేనని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలని కోరారు. చదువుల్లో కూడా పిల్లలు ముందుండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దొరబాబు చౌదరి, మాజీ కన్వీనర్ చంద్రమౌళి, ఎంపీటీసీ ఆర్ఎస్‌బాబు, హైస్కూలు పీడీ రవీంద్రారెడ్డి, హెచ్ఎం రవీంద్రనాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**చిత్తూరు రూరల్:** నగర పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కౌన్సిల్ హాలులో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ సకాలంలో పూర్తవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్లు, మురుగుకాల్వ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. వినాయక చవితి పండగకు సంబంధించి మట్టి వినాయ విగ్రహాలనే వాడే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి చర్యలు చేపట్టాలని, అదే సమయంలో ప్రత్యామ్నాయంగా కూడా బ్యాగులను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మన్యం, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

## కిడ్నీ బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సాయం



వెంకటేష్‌కు రూ.10 వేలు ఆర్థిక సాయం చేస్తున్న పార్థసారథి నాయుడు

**చిత్తూరు కల్చరల్:** కిడ్నీ బాధితుడికి మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. చిత్తూరు రూరల్ మండలంలోని దిగువమాసాపల్లె పంచాయతి, చిన్నగానివూరు హరిజనవాడకు చెందిన వెంకటేష్ (46)కు రెండు కిడ్నీలు పాడయ్యాయి. గత నాలుగు సంవత్సరాలుగా వెంకటేష్ మంచానికే పరిమితమయ్యాడు. ఇతనికి ఆరుగురు ఆడపిల్లలు, భార్య ఉన్నారు. ఇతడి సంపాదన పైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబం ఇప్పుడు రోడ్డు మీద పడింది. కనీసం తినడానికి తిండిగింజలు లేక అరువు అడిగి తింటూ జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు చెవిన పడింది. దీంతో ఆయన వెంటనే స్పందించి వెంకటేష్ నివాసానికి వెళ్ళి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసారు. ఆయన మాట్లాడుతూ పాండిచ్చేరి సమీపంలో జిప్మర్ ఆస్పత్రి ఉందని, అక్కడ వైద్యం ఉచితంగా అందిస్తారని తెలిపారు. అనంతరం తన కారు ఇచ్చి ఆస్పత్రికి పంపారు. నగర ప్రజలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సాయం చేయదలచిన వారు 9885437085 నెంబరును సంప్రదించాలన్నారు.

## 'అమ్మఒడి'లో నామకరణ మహోత్సవం

**చిత్తూరు కల్చరల్:** నగర సంతపేటలో ఉన్న అమ్మఒడి ఆశ్రమంలో నామకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గతనెలలో పాకాల మండల కేంద్రంలో మతిస్థిమితం లేకుండా కనిపించిన ఓ మహిళను అక్కడి పోలీసుల సమాచారంతో అమ్మఒడికి తీసుకొచ్చారు. ఆమె అప్పటికే 7 నెలలు గర్భవతిగా ఉంది. దీంతో ఆమె ఆలనాపాలనా ఆశ్రమ నిర్వాహకుడు పద్మనాభ నాయుడు చూసారు. ఆమె సోమవారం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ బిడ్డ నామకరణ మహోత్సవం నగర ప్రముఖుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అతనికి అబ్దుల్ కలాం అని నామకరణం చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సతీమణి డాక్టర్ మంజుల, ఏఎస్పీ రాధిక, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, ఐసీడీఎస్ అధికారులు నాగశైలజ పాల్గొని బిడ్డను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరక్టర్లు మధుబాబు, చంద్రశేఖర్, ధనమ్మ, నగర ప్రముఖులు పాల్గొన్నారు.



అమ్మఒడి ఆశ్రమంలో నామకరణం

### పోస్టల్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించండి

**పాలసముద్రం:** పోస్టల్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం వెంగళరాజుకుప్పం సబ్ పోస్టాఫీసు కార్యాలయంలో ఉద్యోగులు సమ్మె చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిమండ్‌లు పరిష్కరించే వరకు నిరవదిక సమ్మెను చేస్తామని హెచ్చరించారు. సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాలలో బట్వాడ పూర్తిగ నిలిచి పోయింది. అలాగే పోస్టాఫీసులు పని చేయక పోవడంతో ఉపాధి కూలీలు అవస్థలు పడ్డారు.

# లైసెన్సులు లేకుండా ఆటోలు నడపకండి

## డ్రైవర్లకు ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప హెచ్చరిక

**చిత్తూరు టౌన్:** చిత్తూరులో డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ఎవ్వరూ ఆటోలు నడపరాదని ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప అన్నారు. ఆటోలు బాడుగకు ఇచ్చే యజమానులు సైతం డ్రైవింగ్ లైసెన్సు వుంటేనే ఆటోలు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ మేరకు నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లకు, యజమానులకు బుధవారం స్థానిక బీఎస్‌కణ్ణన్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా, మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదానికి గురి కావడంతోపాటు ఎవరికైనా ప్రాణహాని కల్పించినట్లైతే సంబంధిత ఆటో డ్రైవర్లకు, యజమానికి 10 సంవత్సరాల పాటు శిక్ష పడేలా చూస్తామన్నారు. ఎవరైనా మృతికి కారకులైన వారికి 304 పార్ట్-2 సెక్షన్ కింద కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చూస్తామని డ్రైవర్లను హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోరాదని, ప్రధానంగా స్కూలు పిల్లలను తీసుకెళ్ళే డ్రైవర్లు చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైవర్ పక్కన ఎట్టిపరిస్థితిలోనూ పిల్లలను కూర్చోబెట్టరాదని, కాలం చెల్లిన ఆటోలను నడపరాదని ఆయన సూచించారు. ఆటో స్టాండ్‌ల వారీగా డ్రైవర్లకు చంద్రన్న భీమా పాలసీలు తీసి ఇప్పించడానికి చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు సిద్ధంగా వున్నామన్నారు. రోడ్డు భద్రతకు సంబంధించిన యాప్‌ను డ్రైవర్లందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని, తద్వారా తరచూ జరిగే ప్రమాదపు హెచ్చరికల చిత్రాలు, ఇతర సూచనలను సెల్‌ఫోన్‌లకు మెసేజ్ రూపంలో వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు మనోహర్, నాగభూషణం, రైటర్ మోహన్, సిబ్బంది, ఆటో యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్లకు సూచనలిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప

## అవగాహనతోనే మాతాశిశు మరణాలను నిలువరించగలం

**యాదమరి:** అవగాహనతోనే మాతాశిశు మరణాలను నిలువరించగలమని ఏపీఎంవో తిరుజ్ఞానం అన్నారు. బుధవారం ఉదయం పి.గొల్లపల్లి ఆరోగ్య ఉపక్రేందంలో బాలింతలకు, గర్భవతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు 21 సంవత్సరాలు వచ్చిన తరువాతనే పెళ్లి చేయాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే తల్లీబిడ్డల ప్రాణాలకు ప్రమాదమన్నారు. మీజల్స్ రూబెల్లా టీకాను ప్రతి చిన్నారికీ వేయించాలన్నారు. సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది విమల తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన ఆనందగిరి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

**పాకాల:** మండలంలోని ఊట్లవారిపల్లె ఆనందగిరి (పాళ్యంకొండ)పై వెలసిన శ్రీవల్లీ దేవసేనపమేత సుబ్రమణ్యస్వామివారి 69వ ఆడికృత్తిక బ్రహోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిసాయి. 12న అక్కగార్లపూజతో ప్రారంభమయిన ఉత్సవాలు బుధవారం యాగపూజ, పూర్ణాహుతి, కలశాభిషేకం, తోటోత్సవము, ధ్వజావరోహణము, పాన్పు సేవతో పూర్తయ్యాయి. ఈ ఉత్సవాలు పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుండి విశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జడ్పీచైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వలపల దశరథ నాయుడు, పాకాల జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రరెడ్డి, సినీనటుడు సుమన్ తదితరులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.ఆనంద చౌదరి, కమిటీ సభ్యులు బాలనగేష్, ఆర్ .విశ్వనాథనాయుడు, కె.విజయ సింహారెడ్డి, టి.రెడ్డమ్మ, కార్యనిర్వహణ అధికారి సీతారామిరెడ్డి, అర్చకులు హెచ్.ఎన్.కృష్ణమూర్తిశర్మ, కె.శంకరనారాయణ శాస్త్రి, సిబ్బంది కోరా ప్రకాష్‌నాయుడు, ఉభయదారులు వెలకటూరి రామచంద్రనాయుడు, యశోదమ్మ, శ్రీరామనేని మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.






ఆడికృత్తిక మహోత్సవాలలో తోటోత్సవం - వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామివారు

## సినిమా గైడ్

### చిత్తూరు

| | |
|---|---|
| రాఘవ | లై |
| దేవి | టాయ్‌లెట్ |
| గురునాథ | ఫిదా |
| ఎంఎస్‌ఆర్ | జయ జానకి నాయక |
| విజయలక్ష్మి | నేనేరాజు నేనే మంత్రి |
| చాణక్య | నక్షత్రం |
| వెంకటేశ్వర | పొదువాగ ఎన్X మనసు తంగం |
| ఆనంద్ | రాక్షసి |

## 450 లీటర్ల సారా స్వాధీనం

**చిత్తూరు క్రైం:** అక్రమంగా తరలిస్తున్న 450 లీటర్ల నాటు సారాను ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ విజయకుమార్ తెలిపిన వివరాల చేరకు బుధవారం ఉదయం చిత్తూరు రూరల్ మండలంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా తాళంబేడు క్రాస్‌వద్ద ద్విచక్రవాహనంపై గన్నీ బ్యాగ్ మూటతో వస్తున్న వ్యక్తిని ఆపడానికి ప్రయత్నించామన్నారు. అయితే అతడు వాహనాన్ని అపకుండా వెళ్ళడంతో వెంబడించామన్నారు. కొంత దూరం వెళ్లిన తరువాత అతడు ద్విచక్రవాహనాన్ని వదలి పారిపోయాడని చెప్పారు. గన్నీ బ్యాగ్ మూటను తనిఖీ చేయగా 450 లీటర్ల సారా ప్యాకెట్లు వున్నాయన్నారు. ఈ మేరకు వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడిలో ఎస్సై సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారని సీఐ తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లే లేరా ?

**- మట్టి పనులనూ కేటాయించడంలేదు**

**- చిత్తూరు నగర పాలక సంస్థలో వివక్ష**



మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాలవలవన్‌కు ఫిర్యాదు చేస్తున్న జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు రూరల్:** ఎస్సీ, ఎస్టీలకు విద్య, ఉద్యోగ రంగాలతో పాటు ప్రైవేటు రంగంలోను రిజర్వేషన్ కల్పించి ఆర్థిక భరోసా కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదు. తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నత చదువులు చదువుకొని ఉపాధి లేక అల్లాడుతున్నారు. మున్సిపల్, నగరపాలక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు 15 శాతం పనులు కల్పించాలని నిబంధనలు ఉన్నప్పటికీ నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికార యంత్రాంగం ఎస్సీ, ఎస్టీలు లేరని నిర్ణయించుకున్నట్లున్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ళు దాటుతున్నా ఇంతవరకు నగర పాలక సంస్థ పరిధిలో ఒక్క ఎస్సీ, ఎస్టీకి కూడా రూపాయి కాంట్రాక్టు పనులు ఇచ్చిన దాఖలాల్లేవు.

చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 2 లక్షల జనాభా ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ జనాభా 20 శాతంపైనే. ఏటా నగరపాలక సంస్థ పరిధిలో కోట్లాది రూపాయల పనులు జరుగుతున్నాయి. అయితే ఈ పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు ఇంతవరకు రూపాయి కాంట్రాక్టు పనులను మంజూరు చేయలేదు. మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు 15 శాతం కాంట్రాక్టు పనులకు కేటాయించాలని ప్రభుత్వం 1990 సెప్టెంబరు 5న జీవో ఎంఎస్ నెంబరు 398, 477లను జారీ చేసింది. ఈ జీవోల ప్రకారం ప్రతి క్వార్టర్‌కు వచ్చే కాంట్రాక్టు పనుల్లో విధిగా ఎస్సీ, ఎస్టీలకు 15 శాతం పనులను కేటాయించాలి. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్‌లోనే ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు కేటాయించే పనుల వివరాలను కూడా పొందుపరచాల్సి ఉంది. అయితే నగరపాలక సంస్థ అధికారులు, పాలకవర్గం ఎస్సీ, ఎస్టీలకు పనులను కేటాయించడం లేదు. కొన్నేళ్ళుగా ఈ జీవో అమల్లో ఉన్నప్పటికీ అధికారులు అమలు చేయడం లేదు.

**జిల్లా కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అన్యాయం**

ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు విధిగా 15 శాతం పనుల్లో రిజర్వేషన్లు కల్పించాలని జీవో చెబుతోంది. ఈ జీవోను తిరుపతితో పాటు పలు మున్సిపాలిటీల్లో కూడా ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు పనులను కేటాయిస్తున్నారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరపాలక సంస్థలో మాత్రం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం లేదు. తిరుపతిలో ఐఏఎస్ అధికారిగా ఉన్న హరికిరణ్ కూడా విధిగా 15 శాతం పనులను కేటాయిస్తున్నారు. కలెక్టర్‌తో పాటు జేసీ, జేసీ-2తో పాటు ఉన్నతాధికారులంతా జిల్లా కేంద్రంలోనే ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ బుధవారం అమరావతిలో మునిసిపల్‌శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరి కరికాలవన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

# చిత్తూరులో వర్షం



వర్షపు నీళ్ళతో పొర్లుతున్న ఎంఎస్ఆర్ సర్కిల్

**చిత్తూరు లీగల్**: బుధవారం సాయంత్రం కురిసిన వర్షంతో చిత్తూరు నగర రోడ్లన్నీ పొంగిపొర్లాయి. ఎప్పుడో కట్టిన మురుగు కాల్వలు పూడిపోవడంతో చిన్నపాటి వర్షం వస్తే కూడా వర్షపు నీరంతా రోడ్లపై పారుతున్నాయి. బుధవారం సాయంత్రం కురిసిన వర్షం కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడ్డారు. ఇదే అదనుగా ఆటో వాలాలు ధరలను పెంచేశారు. కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థులు బస్టాండుకు, ఇతర ప్రాంతాలకు చేరుకోవడానికి అధిక ధరలు చెల్లించి వెళ్ళగా మరి కొంతమంది తడుస్తూనే ఇళ్లు చేరుకున్నారు. వర్షపునీళ్ళతో మురుగు నీరంతా రోడ్లపైకి రావడంతో జనం ఇబ్బందులు పడ్డారు. వ్యాపారాలు స్తంభించిపోయాయి.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చిత్తూరు లీగల్:** నగరంలోని నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా గురువారం పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ ఎం.మునిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సార్ సర్కిల్, కొండమిట్ట, మిట్టూరు, జడ్పీ ఆఫీసు, వినాయకపురం ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా వుండదని తెలిపారు. అలాగే జానకారపల్లె, రామ్ నగర్ కాలనీ, న్యూట్రిన్ కాలనీ, దర్గా సర్కిల్ ఏరియాలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు విద్యుత్ సరఫరా వుండదని పేర్కొన్నారు.

# చెత్త తరలింపునకు కంపాక్టర్

**నగరపాలక సంస్థకు అప్పగించిన అశోక్ లేలాండ్**




మేయర్ కటారి హేమలత, ఎమ్మెల్యే సత్యప్రభలకు కంపాక్టర్ తాళం చెవులను అందిస్తున్న అశోక్ లేలాండ్ ప్రతినిధులు

**చిత్తూరు రూరల్:** చిత్తూరు నగర పాలక సంస్థలో పారిశుధ్య విభాగంలో చెత్తను తీసుకెళ్ళడానికి అవసరమైన కంపాక్టర్‌ను అశోక్ లేలాండ్ ప్రతినిధులు బుధవారం నగరపాలక సంస్థకు అప్పగించారు. పారిశుధ్యం విభాగంలో పనిచేసే వాహనాలన్నీ మరమ్మతులకు గురవ్వడంతో తక్కువ కెపాసిటీలో చెత్త తరలింపు జరుగుతోంది. దీంతో డీజల్, ఇతర ఖర్చులు అధికంగా అవుతున్నాయని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. దీంతో ప్రభుత్వం రూ.40 లక్షల విలువ చేసే కంపాక్టర్‌ను కేటాయించింది. ఇది 16 మెట్రిక్ టన్నుల చెత్తను తీసుకెళ్ళే సామర్థ్యం కలిగి ఉంది. బుధవారం మేయర్ కటారి హేమలత, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యంలకు వాహనానికి సంబంధించిన తాళం చెవులను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రవి, టీడీపీ నేత కటారి ప్రవీణ్, కార్పొరేటర్లు శ్రీకాంత్, వెంకట్, ఎంఈ సుబ్బరాయుడు, టీపీవో నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రమణ్యస్వామి పుష్పపల్లకి సేవ



**చిత్తూరు కల్చరల్**: ఆడికృత్తికను పురస్కరించుకొని నగర గిరింపేటలోని చెంగల్వరాయకొండపై వెలసిన సుబ్రమణ్యస్వామి పుష్పపల్లకి సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి మహాఅభిషేకం, అలంకారం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శాంతి అభిషేకం చేసి ధూపదీప నైవేద్యం, ఆరాధనలు చేశారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. సాయంత్రం పల్లకిని విశేష పుష్పాలతో సుందరంగా అలంకరించి, విద్యుత్‌దీపాలను అమర్చి ఉత్సవమూర్తులను పుష్పపల్లకిలో అధిష్ఠింపజేసి నగరవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, ఆలయ ఛైర్మన్ ఏజీ సంపత్, టీడీపీ నేత బద్రీ నారాయణ, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ షణ్ముగం, కార్తిక, భాను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



సుబ్రమణ్యస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సత్యప్రభ, ఆలయ ఛైర్మన్ సంపత్ తదితరులు

## సాగుభూములను వదిలివెళ్ళమంటున్నారు... న్యాయం చేయండి

**చిత్తూరు లీగల్:** మూడేళ్ళుగా సాగు చేసుకుంటున్న భూమిని వదిలి వెళ్ళిపొమ్మంటున్నారు... న్యాయం చేయండంటూ పలువురు దళితులు వాపోయారు. ఇందుకు సంబంధించి... పెనుమూరు మండలం సామిరెడ్డి పల్లె రెవిన్యూ గ్రామ పరిధిలో సర్వేనెం. 605లో ఐదు ఎకరాల 25 సెంట్ల డీకేటీ భూమి వుంది. ఈ భూమిలో రాళ్ళు రప్పలు వుండటంతో పెద్దరాశిపల్లె, మాదిగపల్లె గ్రామ ప్రజలు ఆ రాళ్ళు రప్పలను తొలగించి ఆ భూమిలో గత మూడేళ్ళుగా ఏదోఒక పంట పండించుకునేవారు. ఈ నేపథ్యంలో బుధవారం దళిత రైతులు పొలం వద్దకు వెళ్ళి పనులు చేసుకుంటుండగా పక్కగ్రామానికి చెందిన కొంతమంది భూములను వదిలి వెళ్ళిపోవాలంటూ బెదిరింపులకు దిగారు. గ్రామస్థులు అధికసంఖ్యలో తమకు న్యాయం చేయండంటూ సివిల్ కోర్టు జడ్జీలకు వినతి పత్రం ఇచ్చేందుకు రాగా... ఆ కోర్టు జడ్జిలు సెలవుపై వెళ్ళడంతో గ్రామస్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టు వద్దే వేచి వుండి.. వెనుదిరిగి వెళ్ళారు.

## చలో విజయవాడ విజయవంతం చేయండి

**చిత్తూరు లీగల్**: సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మధుబాబు కోరారు.

నగరంలోని రెవిన్యూ భవనంలో మిలియన్ మార్చ్‌కు సంబంధించిన గోడపత్రికను బుధవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో తలపెట్టనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు పాల్గొని రాష్ట్రంలోని 80,000 కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. సీపీఎస్ ఉద్యోగుల పోరాటాన్ని ఏపీజేఏసీ ముందుండి నడిపిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ చిత్తూరు జిల్లా ఛైర్మన్ ఎం.విజయసింహారెడ్డి, నాయకులు జ్ఞానశేఖర్, శ్రీకాంత్, శరత్‌బాబు, కళైమణి, కళ్యాణ్, రాజేశ్వరి, సునిత, పద్మజ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవతోనే మనిషి జీవితానికి సార్థకత



పుస్తకాలు పంపిణీ చేస్తున్న లోకేష్ రెడ్డి

**చిత్తూరు కల్చరల్:** సమాజసేవతోనే మనిషి జీవితానికి సార్థకత అని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎల్బీఐ మేనేజింగ్ డైరెక్టర్ ముత్తిరేవుల లోకేష్‌రెడ్డి అన్నారు. తపోవనం పాఠశాల విద్యార్థులకు ఆయన 40 వేల రూపాయిలు విలువ చేసే నోటు పుస్తకాలను పంపిణీ చేసారు. ప్రతిఒక్కరూ తాము ఎంత సంపాదించాము అనుకోవడం కన్నా ఎంతమందికి సేవచేసామనే దృక్పథంతో వుండాలని అన్నారు. పారిశ్రామికవేత్తలు పేద విద్యార్థులను ఆదుకొనేందుకు ముందుకు రావాలన్నారు. తాము ఏర్పాటు చేసిన శ్రీ సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఈ ఏడాది పూతలపట్టు, గంగాధరనెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాల్లోని ఏడు వేల మంది విద్యార్థులకు 10 లక్షల రూపాయిలు విలువ చేసే నోటుపుస్తకాలు, కంప్యూటర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా ట్రస్ట్ ఛైర్మన్ రామమూర్తిరెడ్డి, నాయకులు కుమార్ రెడ్డి, ప్రకాష్, క్రిష్ణమూర్తి, నవీన్ కుమార్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిజియోథెరపీని సద్వినియోగపరచుకోండి

**గుడిపాల:** ఫిజియోథెరపీని సద్వినియోగపరచుకోవాలని మండల ఎంపీపీ దీపశ్రీ అన్నారు. బుధవారం ఆమె నరహరిపేట హైస్కూల్ ప్రతి వారం జరిగే ఫిజియోథెరఫి చికిత్సలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వ్యాధిగ్రస్థులను చులకనగా చూడరాదని అన్నారు. ప్రతి వారం ఫిజియోథెరఫి క్లాసులకు వారిని తప్పకుండా తీసుకురావాలని తెలిపారు. వారితో వచ్చే వారికి బస్ టికెట్‌లో సగం తీసుకుంటారని తెలియజేశారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వేలంగాని, 197 రామాపురం ఎంపీటీసీ విక్టోరియ, పిజియోథెరఫి వైద్యులు పాల్గొన్నారు.

# హైస్కూలు అమ్మాయిలకు కరాటే

## 85 మంది మాస్టర్ల ఎంపిక



ఇంటర్వ్యూలో కరాటేను ప్రదర్శిస్తున్న మహిళా శిక్షకురాలు

**చిత్తూరు సిటీ:** జిల్లాలోని ప్రభుత్వ హైస్కూళ్లలో చదివే బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 'ఆత్మరక్షణ' శిక్షణ కోసం 85 మంది కరాటే మాస్టర్లను సర్వశిక్షా అభియాన్ అధికారులు ఎంపిక చేశారు. బుధవారం స్థానిక డీఈవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలలో ఎస్వీయూ మార్షల్ ఆర్ట్స్ ప్రొఫెసర్ సుదర్శన్‌వర్మ, డీఎస్‌డీవో బాలాజీ, సర్వశిక్షాఅభియాన్ అసిస్టెంట్ ఏఎంవో లోకనాథం, ఫిజికల్ డైరెక్టర్ పాండ్యన్ తదితరులు పాల్గొని అర్హులైన కరాటే మాస్టర్లను ఎంపిక చేశారు. జిల్లాలోని 610 హైస్కూళ్లల్లో వున్న బాలికలకు ప్రత్యేకంగా కరాటేలో శిక్షణను ఇవ్వడం కోసం ఈ కరాటే మాస్టర్లను ఎంపిక చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్వ్యూలకు మొత్తం 104 మంది కరాటే మాస్టర్లు హాజరవగా వారిలో నైపుణ్యాన్ని పరిశీలించి మెరుగైన ప్రదర్శనను ఇచ్చిన 85 మందిని ఎంపిక చేశారు. బ్లాక్‌బెల్టు, బ్రౌన్‌బెల్టు వున్న వారికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఎంపిక చేశారు. ఎంపికైనవారికి రెండుమూడు రోజుల్లో నియామక ఉత్తర్వులను ఇవ్వనున్నారు.

## మండల గోదాముల్లో

# ఇక ఈ-పాస్

**పైలెట్ ప్రాజెక్టు కింద కుప్పం, చిత్తూరు ● 20 నుంచి మొదలు**

**● సెప్టెంబరు నుంచి అన్ని పాయింట్లకు వర్తింపు**

**చిత్తూరు కలెక్టరేట్:** తెల్ల రేషన్‌కార్డుదారులందరికీ నిత్యావసర వస్తువుల పంపిణీకి ఉద్దేశించిన ఈ-పాస్ విధానం విజయవంతం కావడంతో ఈ విధానాన్ని మండల స్థాయి గోదాముల్లో సైతం అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈనెల 20నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన చిత్తూరు, కుప్పం ఎం.ఎల్.ఎస్ పాయింట్లలో దీనిని అమలుచేయదలిచారు. పది రోజుల్లో లొసుగులు గుర్తించి సెప్టెంబర్ 1 నుంచి జిల్లాలోని మిగిలిన 26 ఎం.ఎల్‌స్టాకు (మండలస్థాయి స్టాకు) పాయింట్లలో అమలు చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా 1089620 తెల్ల రేషన్ కార్డులకు 18260.720 మెట్రిక్ టన్నుల బియ్యం, 86760 అన్నపూర్ణ అంత్యోదయ కార్డులకు కేజీ వంతున చక్కెర, ఇతర కార్డులకు గోధుమపిండిని 2853 చౌకదుకాణ డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారు. స్టేట్ టూ కెరియర్ కింద ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి చౌకదుకాణాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ అవుతున్నాయి. కాగా ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి బియ్యం తూకం తక్కువగా వస్తున్నట్లు చౌకదుకాణ డీలర్లు ఫిర్యాదు చేస్తున్నారు. తక్కువ తూకం నష్టాన్ని తాము భరించి ఈ-పాస్ ద్వారా కార్డుదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని వారు ఆరోపిస్తున్నారు. దీంతో మేల్కొన్న పౌరసరఫరాల సంస్థ యంత్రాంగం ఎంఎల్ పాయింట్లలో సైతం ఈ-పాస్ విధానం ప్రవేశపెట్టడంతో పాటు కచ్చిత తూకం ద్వారా నిత్యావసర వస్తువులు అందించాలని నిర్ణయించింది. తొలివిడతగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద కుప్పం, చిత్తూరు ఎంఎల్‌ఎస్ పాయింట్లు గుర్తించి అమలుచేయాలని నిర్ణయించారు. నెలచివరి వరకు పంపిణీలోని సాధకబాధకాలను గుర్తించి వాటిని సరిచేస్తారు. ఇకపై ఆయా ఎంఎల్ పాయింట్ల పరిధిలోని చౌకదుకాణ డీలర్లు నేరుగా పాయింట్ల వద్ద వెళ్ళి వేలిముద్ర వేయాలి. ఆ తర్వాత వారి సమక్షంలో ఆ డీలర్ పరిధికి చెందిన బియ్యం కోటాను ఖచ్చిత తూకం ద్వారా అందిస్తారు. దీంతో తూకాల్లో అక్రమాలకు ఆస్కారం ఉండదు.

# పదకొండు మండలాల్లో వర్షం

**చిత్తూరు కలెక్టరేట్:** ఉపరితల ఆవర్తనం కారణంగా బుధవారం జిల్లావ్యాప్తంగా ఆకాశం ముసురుపట్టి పలుచోట్ల వర్షాలు కురిసాయి. చిత్తూరు నగరం, పరిసర మండలాల్లో మధ్యాహ్నం 2 - 3 గంటల మధ్య బలమైన వర్షం కురిసింది. గడచిన 24 గంటల్లో 11 మండలాల్లో తేలికపాటి నుంచి ఓ మాదిరి వర్షం కురిసింది. మండలాలవారీగా నమోదైన వర్షపాత వివరాలు ఇలా వున్నాయి. కుప్పంలో 45, గుడుపల్లెలో 48.4, శాంతిపురం 18, రామకుప్పం 26, వి.కోటలో 25.2, బైరెడ్డిపల్లెలో 6.4, పాలసముద్రంలో 1.2, నగరిలో 16.6, పెద్దమండ్యంలో 4.4, గుర్రంకొండలో 2.2, మదనపల్లెలో 3.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

# 'వనం-మనం'పై విస్తృత ప్రచారం

## ప్రతి శనివారం అవగాహనా కార్యక్రమాలు



డీఎఫ్‌వో శ్రీనివాసులు

**చిత్తూరు క్రైం:** 'వనం-మనం' కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు సామాజిక వనవిభాగం డీఎఫ్‌వో శ్రీనివాసులు చెప్పారు. బుధవారం జిల్లా సామాజిక వనవిభాగం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పచ్చదనాన్ని పెంచేందుకు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ముఖ్యంగా ప్రజల్లో మొక్కల పెంపకంపై అవగాహన పెంచేందుకు విద్యార్థులచే అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. నవంబర్ 11 వరకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులచే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను 'ప్రకృతి పిలుస్తోంది' అనే కార్యక్రమం ద్వారా మామండూరు, ఉబ్బలమడుగు, హార్సిలీహిల్స్, తలకోన, తిరుపతిలోని జూపార్క్, జంగిల్ బుక్ తగితర ప్రాంతాలకు అటవీశాఖ నిధులతో తీసుకువెళతామన్నారు. ఆసక్తిగల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీఎఫ్‌వోను సంప్రదించాలని పేర్కొన్నారు. మొదటిసారిగా వెదురుకుప్పం మండలంలో ఎంపిక చేసిన 40 మంది విద్యార్థులను 19న తిరుపతి జూపార్క్, కపిలతీర్థంలోని జంగిల్ బుక్‌కు తీసుకువెళుతున్నామన్నారు. ప్రతి శనివారం విద్యార్థులచే గ్రీన్ ర్యాలీ, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నామన్నారు. మొక్కల పెంపకంపై మండల, జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని చెప్పారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీల ద్వారా మొక్కల పెంపకంపై ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 4 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. జిల్లాలోని 28 నర్సరీల్లో మొక్కలు అందుబాటులో వున్నాయని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో నాటడానికి మొక్కలు ఉచితంగా ఇస్తామని చెప్పారు. ప్రజలు కూడా విరివిగా మొక్కలు నాటడానికి ముందుకు రావాలని డీఎఫ్‌వో పిలుపునిచ్చారు.

# స్తంభించిన గ్రామీణ తపాలా

**● నిరవధిక సమ్మెలోకి 2184 మంది డాక్ సేవక్స్**

**● ఉత్తరాల బట్వాడా, ఇతర సేవలకు అంతరాయం**



చిత్తూరులో ధర్నా నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

**చిత్తూరు కలెక్టరేట్:** ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపునందుకుని బుధవారం నుంచి జిల్లావ్యాప్తంగా 2184 మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెలోకి వెళ్ళడంతో తపాలా సేవలు స్తంభించాయి. ఉత్తరాల బట్వాడాకు అంతరాయం ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన వేతన చెల్లింపులకు అవరోధం ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లకు 8 గంటల పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, 2004కు ముందు చేరినవారికి అందరివలే పింఛన్లు మంజూర్లు చేయాలని, లక్ష్యాల పేరిట వేధించడం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ నిరవధిక సమ్మెకు దిగారు. జిల్లావ్యాప్తంగా 384 ప్రధాన, బ్రాంచ్ పోస్టాఫీసుల్లో బుధవారం తపాలా సేవలకు అంతరాయం ఏర్పడింది. గ్రామీణ పోస్టాఫీసుల్లో సేవింగ్స్ బ్యాంకు, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి యోజన, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ కార్యకలాపాలు ఆగిపోయాయి. చిత్తూరు ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట బుధవారం ప్రారంభమైన నిరసనదీక్షలో పలువురు పాల్గొన్నారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగ సంఘ నేతలు మాట్లాడుతూ 2016 జనవరి నుంచి చెల్లించాల్సిన ఏడవ పే కమిషన్ అమలుచేయాలని చిత్తూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణస్వామి, జి.రామ్మూర్తి డిమాండ్ చేసారు. రిటైర్డ్ జీడీఎస్ సిబ్బందికి 16 1/2 నెలల జీతం గ్రాట్యుటీగా చెల్లించాలని, 25 శాతం పోస్ట్‌మన్ ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, మరో 25 శాతం పోస్టులు పరీక్షల ద్వారా మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలన్నారు. 10, 20, 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన జీడీఎస్‌లకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేసారు.

# ముక్కంటి ఆలయ అర్చకుల 'పంచాయతీ' తెగేనా?

**● ఈవో భ్రమరాంబ తీరుపై అసంతృప్తి**

**● నేడు దేవాదాయశాఖ మంత్రి రాక**

**శ్రీకాళహస్తి:** ముక్కంటి ఆలయ అర్చకుల్లోని ఓ వర్గానికి... కార్యనిర్వహణాధికారి భ్రమరాంబకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిత్యం దేవుడి సేవలో ఉండే తమను అవమానాలకు గురిచేస్తోందంటూ ఈవో భ్రమరాంబపై దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు తదితరులకు అర్చకులు ఫిర్యాదు చేశారు. అంతే కాదు ఆలయం వద్దే నిరసనకూ దిగారు. ఈ పరిణామాలు శ్రీకాళహస్తి క్షేత్రంలో చర్చనీయాంశంగా మారాయి.ఆలయానికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే సమయంలో ఈవో భ్రమరాంబ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శ చాలాకాలంగా ఉంది. మరోవైపు ధర్మకర్తల మండలి సభ్యులకు, భ్రమరాంబకు మధ్య వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదలుకుని... మహాకుంభాభిషేకం, చాగంటి కోటేశ్వరరావు గిరిప్రదక్షిణ, ఆలయ అభివృద్ధి పనుల విషయమై ధర్మకర్తల మండలి సభ్యులతో కనీసం చర్చించకుండానే నిర్ణయాలు తీసుకోవడం పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలి సమావేశం సందర్భంగా అజెండా తయారీలో కూడా సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలి సమావేశాల్లో కూడా పలు పర్యాయాలు ఈవోకు, సభ్యులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదాలు జరిగాయి. విశేషమేమంటే ఈవో భ్రమరాంబకు విశ్వాస పాత్రులుగా గుర్తింపు పొందిన అర్చకులే ఇప్పుడు నిరసన స్వరం విన్పిస్తున్నారు. వేదపండితులు, అర్చకులు, పరిచారకులు భక్తుల నుంచి కానుకలు స్వీకరిస్తున్నారనే సాకుతో హారతి పళ్లేలకు స్వస్తి చెప్పడంతో పాటు పరివార దేవతల వద్ద సేవలు చేసే అర్చకులను వేరే వి . ధుల్లోకి మార్చేశారు. ప్రస్తుతం స్వామి, అమ్మవార్ల సన్నిధిలో మాత్రమే అర్చకులు ఉంటున్నారు. ఇక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసే బాధ్యత కొంతమంది అర్చకులకు అప్పగించారు. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వచ్చే భక్తులు, రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకునే భక్తుల నుంచి కొంతమంది అర్చకులు కానుకలు స్వీకరిస్తున్నారంటూ ఇటీవల కాలంలో తనిఖీలు చేయిస్తున్నారు.తమకంటే కిందిస్థాయి ఉద్యోగి, ఆలయానికి సంబంధం లేని ఓ వ్యక్తి చేత ఈ తనిఖీలు చేయిస్తుండటంతో అర్చకులు ఆవేదనకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో ఈవో భ్రమరాంబ, అర్చకుల మధ్య వివాదం ముదిరింది. ఈవో తీరుకు వ్యతిరేకంగా ముక్కంటి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 4వ తేదీన కొంతమంది వేదపండితులు, అర్చకులు, పరిచారకులు నిరసనకు దిగారు.8వ తేదీన మంత్రి మాణిక్యాలరావుకు, కమిషనరు అనూరాధకు ఫిర్యాదు చేశారు.10వ తేదీన శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి కూడా ఫిర్యాదు చేశారు.స్వాతంత్ర్య దినోత్సవాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును 14వ తేదీన విమానాశ్రయంలో కలిసి సమస్యలు వివరించారు. ఈ నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేస్తున్నారు.ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మంత్రి మాణిక్యాల రావు రాక ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి జోక్యం చేసుకుని ఈ వివాదాలను పరిష్కరించాలని,లేదంటే ఆలయ ప్రతిష్ట దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



ఆలయం వద్ద నిరసన తెలుపుతున్న అర్చకులు (పాతచిత్రం)

## 'మట్టి' కొట్టుకుపోతున్న

# నీరు-ప్రగతి పనులు

**కోట్లాది రూపాయల నిధులు మట్టిపాలు ● ట్రెంచ్ కటింగ్ లేక కుంచించుకుపోతున్న చెరువులు**



గుడిపాల మండలంలో వర్షానికి కోతకు గురైన ఓ చెరువు కట్ట

**చిత్తూరు సిటీ :** వరుస కరువులతో అల్లాడుతోన్న జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం ప్రభుత్వం తొలుత నీరు-చెట్టు, ఆ తర్వాత నీరు-ప్రగతి పథకాలను మంజూరు చేసింది. మొత్తం రూ. 563.83 కోట్లతో 5,274పనులను మంజూరు చేసింది. వాటిలో రూ.312.74 కోట్లతో 3,017 చెక్‌డ్యామ్ పనులు, రూ, 13.29 కోట్లతో 220 సప్లయ్ చానెళ్ల పనులు, రూ. 15.47 కోట్లతో 148 జంగిల్ క్లియరెన్స్ పనులు. రూ. 222..23 కోట్లతో 1,889 చెరువుల అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం ఇచ్చింది. ఇప్పటివరకు 3,190 పనులు పురోగతిలో వుండగా 809 పనులను మాత్రం పూర్తి చేయగలిగారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన నీరు-ప్రగతి పనుల్లో నాణ్యత కొరవడడంతో కోట్లాది రూపాయల ప్రజాధనం మట్టిపాలవుతోంది.

### పర్సంటేజీలతో కునారిల్లుతోన్న నాణ్యతా ప్రమాణాలు

నీరు-ప్రగతి పనుల్లో దాదాపు 90 శాతం వరకు జన్మభూమి కమిటీలే చేపడుతున్నాయి.కమిటీ సభ్యులకు అధికారపార్టీ నాయకుల మద్దతు వుండడంతో పనుల్లో నాణ్యత లేకున్నా ఇరిగేషన్ ఇంజనీర్లు బిల్లులు మంజూరు చేసేస్తున్నారు. చెరువు కట్టల పటిష్టం, కంపచెట్ల తొలగింపు, తూముల రిపేర్లు, సప్లయ్ చానెళ్ల నిర్మాణం, మరమ్మతులు, చెక్‌డ్యాముల రిపేర్లు, కొత్తవాటి నిర్మాణాల పనులు అయిదారు నెలలుగా జరుగుతున్నాయి.వీటిలో రూ. 222.23 కోట్లతో 1,889 చెరువు పనులను జన్మభూమి కమిటీలు చేపడుతున్నాయి.మామూలుగా అయితే చెరువు కట్టలను పటిష్టం చేయడానికి చెరువులోని మట్టిని తోలుతూ రోలర్ల ద్వారా ఎప్పటికప్పుడు తొక్కించాల్సివుంది. అయితే ఒక్కసారిగా వేలాది చెరువు పనులను చేపట్టడంతో రోలర్ల సమస్య తీవ్రమైంది.ఈ కారణంగా ప్రధాన రహదారి పక్కన చేపట్టే పనుల్లో తప్ప మిగిలిన వాటికి రోలర్‌ను వాడకుండానే పనులను పూర్తి చేస్తున్నారు. దీంతో జిల్లాలో కురుస్తున్న వర్షాలకు చెరువు కట్టపై తోలిన మట్టంతా తిరిగి చెరువులోకి చేరుతోంది. అంతేకాకుండా చెరువుకట్టలు కోతకు గురై బీటలు వారుతున్నాయి.వర్షాలు మెండుగా కురిసి చెరువులు నిండినా కట్టలు పటిష్టంగా వుండే పరిస్థితి లేదు. అదేవిధంగా చెరువుల్లోని కంపచెట్ల తొలగింపులో కూడా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి.జంగిల్ క్లియరెన్స్‌ను బిల్లు చేయాలంటే చెరువులోని కంపచెట్లున్న ప్రాంతాన్ని మీటర్ల చొప్పున కొలవాల్సివుంటుంది. కానీ చెరువులోని మునక ప్రాంతాన్నంతా కొలుచుకుని అక్కడంతా కంపచెట్లను తొలగించినట్లు బిల్లులు రాస్తున్నారు.కొన్ని చెరువుల్లో తొలగించిన కంపచెట్లను అక్కడే కాల్చేస్తున్నారు. మరికొన్ని చెరువుల్లో అలాగే వదిలేస్తున్నారు. చెరువులు ఆక్రమణలకు గురికాకుండా నల్లతుమ్మ మొక్కలను 20యేళ్ల క్రితం ప్రభుత్వం నాటించింది. అవిప్పుడు పెద్దచెట్లయ్యాయి.ప్రస్తుతం తొలగిస్తుండడంతో వాటి ద్వారా వచ్చే వేలాది రూపాయల ఆ పనులు చేస్తున్న వారి జేబుల్లోకి చేరుతోంది. వాస్తవంగా అయితే దీన్ని ఆయా చెరువుల అభివృద్ధికే వినియోగించాల్సివున్నా పట్టించుకుంటున్న వారు లేరు.

### కొట్టుకుపోతోన్న చెక్‌డ్యాములు

రూ.312 కోట్లతో 3,017 చెక్‌డ్యాముల నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ జన్మభూమి కమిటీల ద్వారా చేపట్టింది. చెక్‌డ్యాములు నాణ్యత లేకుండా నిర్మించడంతో ఓ మోస్తరు వర్షాలకు కూడా కొట్టుకుపోతున్నాయి.వీటికి ఇంజనీరింగ్ అధికారులు మళ్లీ మరమ్మతులు చేపట్టడం సర్వసాధారణమవుతోంది.

### మంత్రి అమర్ ఆదేశాలు భేఖాతరు

నీరు- ప్రగతి నిధులతోనే ఆ పనులను చేపట్టిన చెరువుల్లో విధిగా ట్రెంచ్ కటింగ్ చేపట్టాలని గతనెల 12వ తేదీ జడ్పీ సమావేశంలో మంత్రి అమరనాథరెడ్డి అధికారులను ఆదేశించారు. దీనివల్ల చెరువులు ఆక్రమణకు గురికాకుండా వుంటాయని పేర్కొన్నారు. అయితే ఇప్పటిదాకా ఒక చెరువులో కూడా ట్రెంచ్ కటింగ్ చేపట్టలేదు.ఈ విషయమై ఇరిగేషన్ ఎస్ఈ శ్రీరామకృష్ణను సంప్రదించగా నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఎవరైనా మండలస్థాయి ఇంజనీర్లు నాణ్యత లేకుండా బిల్లులు చేసినట్లు తెలితే చర్యలు తీవ్రంగా వుంటాయన్నారు. జిల్లాలో ఎక్కడయినా చెరువు పనుల్లో నాణ్యత లోపించినట్లు తమకు సమాచారమిస్తే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలకు కోతకు గురైన చెరువు కట్టలకు మరమ్మతులు చేయిస్తామన్నారు. రోలర్ చేత రోలింగ్ చేయించకపోతే బిల్లులు నిలిపేస్తామన్నారు. స్థానికులు కూడా ఆ విషయంలో తమకు సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు.

# 'రాణి మహల్' అద్భుతం

**చంద్రగిరి కోటను సందర్శించిన పరకాల బృందం ● తిరుమల, తిరుపతిల్లో చారిత్రక ప్రాంతాల పరిశీలన**



పాండవుల కొండపై పరకాల బృందం

**చంద్రగిరి:** చంద్రగిరి కోటలోని మ్యూజియం, రాణి మహల్ అద్భుతంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. తిరుపతి, తిరుమల పరిసరాల్లోని పలు చారిత్రక ప్రదేశాల్ని ఆయన నేతృత్వంలో అమరావతి చరిత్ర, సంస్కృతి అధ్యయన కమిటీ బుధవారం సందర్శించింది. మండలంలోని మల్లయ్యపల్లె అటవీ ప్రాంతంలో కొన్ని వందల సంవత్సరాల కిందట నిర్మించిన పాండవ బండ (మెగాలిక్ బృహత్ సమాధులు)ను వీరు సందర్శించారు. పాండవుల బండ చూసేందుకు వీరు సుమారు పది కిలోమీటర్లు కొండపైకి ట్రెక్కింగ్ చేశారు. అక్కడ నిర్మాణం చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. తిరుపతి నగరం మంచినీళ్ల గుంటలోని గోవిందరాజస్వామి విగ్రహాన్ని వీరు సందర్శించారు. అంతకుముందు తిరుమలలోని శిలాతోరణం, ఎస్వీ మ్యూజియాన్ని వీరు సందర్శించారు. అనంతరం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న టీటీడీ బుక్‌స్టాల్‌ను చూశారు. వీటన్నింటినీ అమరావతి చరిత్ర, సంస్కృతిలో పెట్టనున్నట్లు తెలిపారు. పరకాలతోపాటు డాక్టర్ రంగనాయకులు, ప్రొఫెసర్ కిరణ్‌క్రాంత్ చౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరు బాలసుబ్రహ్మణ్యం, ఎస్.రాజారెడ్డి, ప్రమోద్, రమణ, లైజన్ అధికారి రాజేంద్ర పాల్గొన్నారు.

## సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

## నవ్వుల్ నవ్వుల్

**టీచర్ :** మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

**వెంగళప్ప :** అవును

**టీచర్ :** వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

**వెంగళప్ప :** నేను భయంతో దాక్కోలేదు.

**టీచర్ :** మరి!

**వెంగళప్ప :** మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ..........
2. ప్రయంళ ▸ ..........
3. నయంన ▸ ..........

- పత్తిపాక అంకిత, కోరుట్ల

## కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

## చుక్కలు కలపండి





# 10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

**ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.**

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

### ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

### ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

## టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.



## దారి కనుక్కోండి



## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ..........
2. RAGE ▸ ..........
3. RWEA ▸ ..........

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

## జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం


జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

# ఆక్టోపస్ అదరహో



ఆపరేషన్‌లో శత్రువుల కదలికలను గుర్తించడం కీలకం. ఈ 'స్పాటర్'తో వారి కదలికలను గుర్తిస్తూ.. స్పాట్‌లో తమ కమెండోలకు వైర్‌లెస్‌లో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తారు.



ఇవి పిల్లల బొమ్మలు కాదు. శత్రు స్థావరాల్లోకి వెళ్లి అక్కడి రహస్యాలు పసిగట్టే ఫైబర్ ఆప్టికల్ స్కోప్ నిఘా పరికరాలు.

• గురి తప్పదు



ఆక్టోపస్ వద్ద ఉన్న స్నిపర్ రైఫిల్‌ను పరిశీలిస్తున్న సీఎం. పక్కనే... ఆక్టోపస్ దళపతి సురేంద్ర బాబు. దీనికి అమర్చిన బైనాక్యులర్ కిలోమీటరు దూరంలోని లక్ష్యాన్ని కూడా చూపిస్తుంది.

• పట్టిందంటే ఫట్



ఈ జాగిలాలు వెరీ స్పెషల్. ఉగ్రవాదులపై విరుచుకుపడతాయి. పైగా... ఆయుధం పట్టుకున్న చేతినే తొలుత పట్టుకుంటాయి.



• తూనీగ.. తూనీగ





తూనీగలా రయ్యిమని దూసుకుపోతుంది. వ్యూహాత్మక ప్రాంతాలను చిత్రీకరిస్తుంది.



ఇది బాంబులను నిర్వీర్యం చేసే సిబ్బంది వాడే అత్యాధునిక సూట్. దీని బరువు 28 కిలోలు. దీనిని అరగంటకు మించి ధరించడం దాదాపు అసాధ్యం.

ఉగ్రవాదుల ఏరివేతలో ప్రత్యేక శిక్షణ పొందిన 'ఆక్టోపస్' సిబ్బంది వీరు. బుధవారం మంగళగిరిలో ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తాము వాడే అత్యాధునిక ఆయుధాలను, పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఆక్టోపస్ చీఫ్ సురేంద్ర బాబు వాటి గురించి సీఎంకు వివరించారు.

• ఎటైనా ధనాధన్!



ఏ రైఫిల్ అయినా... సూటిగా ఉన్న టార్గెట్‌నే హిట్ చేస్తుంది. ఈ 'కార్నర్ షూట్' మోడల్‌తో ఆయుధంతో అటూ ఇటూ ఉన్న లక్ష్యాలనూ ఛేదించవచ్చు.

ఆధునిక ఆయుధాలతో ఆక్టోబస్ బలగాలు చేస్తున్న విన్యాసాలు ఇవి.

# ఇస్కాన్‌లో ముగిసిన జన్మాష్టమి వేడుకలు





ఇస్కాన్ సంస్థ వ్యవస్థాపక గురువు శ్రీలప్రభుపాదులకు హారతి, పాలాభిషేకం

**తిరుపతి (సాంస్కృతికం):** స్థానిక హరే కృష్ణమార్గ్‌లోని ఇస్కాన్‌లో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఇస్కాన్ వ్యవస్థాపకాచార్యులు శ్రీల ప్రభుపాదుల 121వ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరిగింది. ఇస్కాన్ సెల్లార్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుపాదుల ఉత్సవమూర్తికి శంఖాభిషేకం నిర్వహించారు. ఇస్కాన్ అధ్యక్షుడు రేవతీరమణ దాస్ ఆధ్వర్యంలో అచ్యుత రాఘవదాస్, గోపాలనిమాయిదాస్‌ల కృష్ణభక్తుల బృందం శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. ఇందులో పంచామృతం, పంచగవ్వలతో అభిషేకం జరిగింది. అనంతరం రేవతీరమణదాస్ ప్రవచిస్తూ శ్రీకృష్ణతత్వాన్ని, భగవద్గీత విశిష్టతను ప్రపంచవ్యాప్తం చేయటంలో ప్రభుపాదులు కీలకపాత్ర పోషించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా 175 దేశాల్లోని 700 ఇస్కాన్ మందిరాలలో వ్యాసపూజలను వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా శ్రీల ప్రభుపాదుల సమగ్ర జీవితాన్ని డిజిటల్ ప్రెజెంటేషన్ ద్వారా భక్తులకు వివరిస్తూ ప్రదర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఇస్కాన్ నిర్వాహకులు రూపేష్‌ప్రభు, నిత్యముక్తిదాస్, బలభద్రప్రభు, పీఆర్వో లీలాపారాయణదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మునగలపాళెంలో
# స్మృతిచిహ్నం ఆవిష్కరణ

ఏర్పేడు మండలం మునగలపాళెంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని పోరాటం చేస్తూ అశువులు బాసిన వారి స్మృతికి చిహ్నంగా నిర్మించిన స్తూపాన్ని బుధవారం ఆవిష్కరించారు. స్వర్ణముఖి నది నుంచి ఇసుక అక్రమ రవాణా ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ యేడాది ఏప్రిల్ 21న మునగలపాళెంవాసులు ఏర్పేడులోని పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అదే సమయంలో ఓ లారీ అతివేగంతో వచ్చి అదుపుతప్పి వారిపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో మునగలపాళెం,ముసలిపేడు గ్రామాలకు చెందిన 16మంది ప్రాణాలు కోల్పోయారు.మరో 15మంది శాశ్వత వికలాంగులుగా మారారు.చనిపోయిన వారి స్మృతి చిహ్నంగా మునగలపాళెం యువకులు గ్రామ ముఖద్వారంవద్ద స్వర్ణముఖి నది ఒడ్డున స్తూపం నిర్మించారు. నాపరాయితో 20 అడుగుల ఎత్తు గల స్తూపాన్ని ఏర్పాటు చేసి పైభాగంలో అరకు చేతపట్టిన అన్నదాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో పాటు శ్రద్ధాంజలి ఘటించే విధంగా శాంతి దీపం వెలిగేలా తయారు చేశారు.ఈ స్తూపాన్ని రాస్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి మునిరత్నం బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మునిరత్నం మాట్లాడుతూ మునగలపాళెంతో రాస్ సంస్థకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. 1982లో ఇక్కడ ఓ నీళ్ల ట్యాంకును నిర్మించామన్నారు. రైతులకు రాస్ తరపున సేవలందించామన్నారు.లారీ ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన 12 మంది రైతులు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమంటూ కంటతడి పెట్టారు. బాధిత కుటుంబాలకు రాస్ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. ఇకనైనా ఇసుక రవాణాను అరికట్టి మృతుల ఆత్మను శాంతింప జేయాలన్నారు. రాస్ కో-డైరెక్టరు వెంకటరత్నం నాయుడు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మోహన్ నాయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి బాలాజీనాయుడు, గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, మృతుల కుటుంబసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

- ఏర్పేడు








అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు-మృతుల కుటుంబ సభ్యులు

# ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా
2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గొగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కౌల్
3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహురు కెన్యాట్టా బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్టా డి) మవాయి కిబాకి
4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13
5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహలని డి) అదూర్ గోపాలకృష్ణన్
6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్
7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9
8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ
9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపి)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా
10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్
11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ది అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్
12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సెథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్
13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్
14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ
15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) నేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)
16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసెఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్
17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్
18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

## జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా
20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి
21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభనన్ డి) మృదులాసిన్హా
22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా
23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)
24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్
25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐ.ఎన్.ఎస్ మిత్ర బి) ఐ.ఎన్.ఎస్ మౌర్య
సి) ఐ.ఎన్.ఎస్ శౌర్య డి) ఐ.ఎన్.ఎస్ సుచిత్ర
26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.కె.జెమిసిన్ బి) ఎన్.పి.ఉలేట్ బి) నోరాకెజెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్
27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్
28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌ఫాని’ ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కుజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్
29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్
30. ‘దీనదయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం
31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్
32. SATH(సస్టెనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్
33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్
34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం
35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింహ్ వాఘేలా డి) అమిత్ షా
36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్ సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్ సి)
37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్
38. 17 దేశాలు పాల్గొన్న ‘హర్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) అస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)
39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989
40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)
41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)
42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ షై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్
43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్
44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) డి | 21) బి | 29) డి | 37) డి |
| | | 14) డి | 22) ఎ | 30) సి | 38) డి |
| 1) సి | 7) బి | 15) డి | 23) ఎ | 31) డి | 39) ఎ |
| 2) బి | 8) డి | 16) బి | 24) సి | 32) సి | 40) ఎ |
| 3) ఎ | 9) సి | 17) ఎ | 25) సి | 33) ఎ | 41) ఎ |
| 4) డి | 10) డి | 18) డి | 26) బి | 34) బి | 42) సి |
| 5) ఎ | 11) ఎ | 19) డి | 27) బి | 35) సి | 43) డి |
| 6) బి | 12) బి | 20) సి | 28) ఎ | 36) బి | 44) డి |

## Jobs ఉద్యోగాలు

### ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
**కాంట్రాక్ట్ వ్యవధి:** రెండేళ్లు
**అర్హత:** బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
**వయసు:** దరఖాస్తు నాటికి 30 ఏళ్ల ఉండాలి.
**వేతనం:** నెలకు రూ.50,000
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 4
**చిరునామా:** Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

### ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
**పోస్టులు:** ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
**అర్హత:** పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్ / ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.50
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 27
**చిరునామా:** The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

# పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

## భారతదేశ వ్యవసాయ రంగం


1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) వినియం గాంధీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

## జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాండ్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) రుుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూర్
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

| సమాధానాలు | | | | | |
|---|---|---|---|---|---|
| | | | 19) సి | 27) డి | 35) సి |
| | | | 20) బి | 28) బి | 36) బి |
| 1) సి | 7) బి | 13) డి | 21) ఎ | 29) ఎ | 37) బి |
| 2) డి | 8) సి | 14) బి | 22) బి | 30) సి | 38) సి |
| 3) సి | 9) సి | 15) డి | 23) డి | 31) డి | 39) డి |
| 4) డి | 10) డి | 16) బి | 24) డి | 32) ఎ | 40) ఎ |
| 5) డి | 11) సి | 17) ఎ | 25) సి | 33) డి | |
| 6) సి | 12) డి | 18) సి | 26) సి | 34) సి | |

## ఉద్యోగాలు

### గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 151
**విభాగాలు:** ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫీషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
**దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**వెబ్‌సైట్:** www.gailonline.com

### ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 95
**పోస్టులు - ఖాళీలు:** స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
**అర్హత:** సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
**వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
**పరీక్ష కేంద్రం:** ఢిల్లీ
**ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 9
**చిరునామా:** Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
**వెబ్‌సైట్:** www.indianforce.nic.in

### ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 1600
**పోస్టులు:** డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్ ) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
**అర్హత:** డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
**ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.700
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 2
**వెబ్‌సైట్:** www.aahc.org.in

### వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**మొత్తం ఖాళీలు:** 657
**పోస్టులు - ఖాళీలు:** మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్ (రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్ / ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్ స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్ / డిగ్రీ పాసై ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 30
**వెబ్‌సైట్:** www.westerncoal.nic.in

### ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**పోస్టులు:** అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్ ), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్‌ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
**వెబ్‌సైట్:** www.iimv.ac.in/careers

### ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**క్యాంపస్‌లు:** అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఏఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ )
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 11
**వెబ్‌సైట్:** www.igntu.ac.in/recruitment.htm

### ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
**పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
**వెబ్‌సైట్:** http://careers.ecil.co.in

### రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
**పోస్టులు:** అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
**వెబ్‌సైట్:** www.rites.com

## పెన్షనర్లకు కరువు భృతి మంజూరుపై హర్షం

**పలమనేరు రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లతో సమానంగా కరువు భృతి మంజూరు చేయడంపై పెన్షనర్ల సంఘం కార్యదర్శి గురురాజారావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 3.668 శాతం పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 141 ప్రకారం ఈ నెల 16న విడుదల చేసిందని ఆయన తెలిపారు. గత ఏడాది జూలై నుండి ఈ ఏడాది ఆగస్టు వరకు చెల్లించాల్సిన కరువు భృతి, అరియర్స్ కింద ఈ ఏడాది సెప్టెంబర్ నెల పెన్షX తో కలిపి అక్టోబర్ 1వ తేదీన చెల్లిస్తారని ఆయన పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయం



**బైరెడ్డిపల్లె :** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్ గౌడు కోరారు. బైరెడ్డిపల్లెలో బుధవారం జరిగిన టీడీపీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారందరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో టీడీపీ నాయకులు డాక్టర్ కదిరప్ప, రాజన్న, చౌడప్ప, సుబ్రహ్మణ్యం శెట్టి, పయణి, అమరనాథరెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రారెడ్డి, గౌరప్పగౌడు, శంకర, చెన్నకృష్ణ, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**బైరెడ్డిపల్లె :** మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో బుధవారం బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలిలో విద్యార్థులతో కలసి మానవహారంగా ఏర్పడి టైఫాయిడ్, మలేరియా, చికెX గున్యా, డెంగ్యూ తదితర వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయిస్తా



**బంగారుపాళ్యం :** పంచాయతీ పరిధిలో అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి స్థలాల మంజూరుకు కృషి చేస్తామని సర్పంచు రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో మౌలిక వసతులను మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్, ఉప సర్పంచు ప్రసాద్ పాల్గొన్నారు.

## విజలాపురంలో బస్ షెల్టర్ నిర్మించండి

రామకుప్పం : పంచాయతీ కేంద్రం విజలాపురంలో బస్‌షెల్టర్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. కెంచనబల్ల, సింగసముద్రం, బల్ల, ఉన్సిగానిపల్లె పంచాయతీలకు చెందిన ప్రజలు పలు పనుల నిమిత్తం విజలాపురానికి రాకపోకలు సాగిస్తుంటారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ కూడలిలో ప్రజలు వేచి ఉండాల్సి వస్తుంది. అక్కడ బస్‌షెల్టర్ లేకపోవడంతో వారు అసౌకర్యానికి గురౌతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విజలాపురంలో బస్ షల్టర్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

### సర్దారు గౌతు లచ్చన్న
# ఆశయాలను నెరవేరుద్దాం



కేక్ కట్ చేస్తున్న గౌడ సంఘ నాయకులు

**బంగారుపాళ్యం :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, బీసీల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన సర్దారు గౌతు లచ్చన్న ఆశయాలను నెరవేరుద్దామని రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షుడు బూసా నాగరాజుగౌడ్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం సర్దారు గౌతు లచ్చన్న 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించి కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. బీసీల అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. కల్లుగీత, గౌడ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలతో పోరాడి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మహేంద్రగౌడ్, మురళీగౌడ్, నీరజాక్షుల గౌడ్, శివలింగయ్యలతో పాటు పలువురు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏఈ శివకుమార్

**పెద్దపంజాణి :** ఇకపై ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు దుకాణాలకు ఆధార్‌కార్డు తప్పక తీసుకెళ్లాల్సి ఉంటుందని ఏడీఏఈ శివకుమార్ తెలిపారు. మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం గంగవరం, పెద్దపంజాణి ఎరువుల డీలర్లతో పుంగనూరు ఏడీఏఈ శివకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు డీలర్లు, సీడీసీఎంఎస్, సింగిల్‌విండోల ద్వారా ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యాపారులు తమ వద్ద ఉన్న బయోమెట్రిక్ యంత్రంతో రైతుల వేదిముద్రలు సేకరించిన వెంటనే సంబంధిత రైతుల పొలాల వివరాలు అందులో ప్రత్యక్షమవుతాయని, దీంతో వారికి కావాల్సిన ఎరువుల వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరతో రసీదు ప్రింట్ వస్తుందని, ఎరువులు ఎంత కావాలన్నా రైతులు పొందవచ్చని నిబంధనలేమీ లేవన్నారు. రైతులకు పంపిణీ చేసిన ఎరువుల వివరాలు మాత్రం సర్వే నెంబర్ వారీగా వెబ్‌ల్యాండ్‌లో నమోదవుతాయన్నారు. కౌలు రైతులు ఎవరి పొలాన్ని కౌలుకు తీసుకున్నారో వారి ఆధార్ కార్డుతో పాటు కౌలు రైతు ఆధార్ కార్డు తీసుకువస్తే భూమి వివరాలు తెలుసుకొని బయోమెట్రిక్ ద్వారా ఎరువులు విక్రయిస్తారన్నారు. ఈ బయోమెట్రిక్ విధానంతో ఎరువులు అమ్మడంలో పారదర్శకత పెరుగుతుందని, డీలర్లు అక్రమాలకు పాల్పడేందుకు అవకాశం ఉండదన్నారు. ఎరువుల కోసం రైతుల ఇబ్బందులు ఉండవని, ఎరువులు బ్లాక్ చేసే అవకాశం ఉండదు కాబట్టి అధిక ధరల భారం కూడా రైతులపై పడదన్నారు. రైతులకు ఎరువులు విక్రయించిన తరువాతనే సదరు తయారీ కంపెనీలకు రాయితీ చేరుతుందన్నారు. ఈ సందర్భంగా డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారులు పరమేశ్వరి, వ్యవసాయాధికారిణి గీతాకుమారి, ఎంపీఈవో అనిల్, పలువురు డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## వాగులు, వంకలకు జలకళ

**బంగారుపాళ్యం :** రెండురోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలతో పలు వాగులు, వంకలు జలకళ సంతరించుకున్నాయి. బుధవారం మధ్యాహ్నం కురిసిన ఓ మోస్తరు వర్షంతో అటవీ ప్రాంతాల నుంచి వర్షపు నీరు ఎక్కువగా రావడంతో వాగులు, వంకలు ప్రవహించి చెరువులు, కుంటల్లోకి చేరాయి. వర్షంతో వేరుశనగ పంట కళకళలాడుతోంది.



### నేడు రుణాల కోసం
## ఇంటర్వ్యూలు

**బైరెడ్డిపల్లె :** మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజగోపాలరావు తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారు తగిన సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు.

### రేపు రైతు సమస్యలపై
## కలెక్టరేట్ వద్ద ధర్నా

**పలమనేరు రూరల్ :** ఈ నెల 18వ తేది రైతుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీఎల్ నరసింహులు తెలిపారు. రైతు రుణమాఫీ, 2016 ఇనX పుట్ సబ్సిడీ పెండింగ్, పంటల బీమా, పంటల గిట్టుబాటు ధర తదితర సమస్యలపై ధర్నా చేస్తామన్నారు. రైతులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### విద్యుదాఘాతంతో
## పాడి ఆవు మృతి



**గంగవరం :** మండలంలోని కల్లుపల్లెలో విజయ్ అనే రైతుకు చెందిన పాడి ఆవు విద్యుదాఘాతంతో మృతి చెందింది. సుమారు రూ.50 విలువ చేసే పాడి ఆవు మృతి చెందడం పట్ల రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాX స్ఫార్మర్ వద్ద ఏర్పాటు చేసిన ఎర్త్ వైర్ నుంచి ప్రమాదవశాత్తు విద్యుతX సరఫరా కావడం, అప్పుడే మేత కోసం వెళ్లిన ఆవు కరెంటు తీగకు తగిలి మృతి చెందినట్లు రైతు వాపోయాడు.

## విద్యా సామగ్రి వితరణ



**బంగారుపాళ్యం :** ముంగరమడుగు దళితవాడలోని పాఠశాల విద్యార్థులకు ఎంపీటీసీ అరవిందబాబు, సర్పంచు భువనేశ్వరిలు బుధవారం విద్యా సామగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితవాడలోని పాఠశాలలో మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించాలని కోరారు. కార్యక్రమంలో హెచX ఎం అముద, ఉపాధ్యాయులు గణపతినాయుడు గ్రామస్థులు పాల్గొన్నారు.

### సినిమా గైడ్

**పద్మశ్రీ : ఫిదా**
**మంజునాథ : జయ జానకి నాయక**
**రంగమహల్ : నక్షత్రం**

## 18 నుంచి సబ్సిడీ రుణ ఇంటర్వ్యూలు

**కుప్పం :** కుప్పం మండలంలో వివిధ కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 18 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు, 19న ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు, 21న బీసీ కార్పొరేషన్ రుణాలకు, 22న మైనారిటీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక మండల కార్యాలయంలో ఆయా తేదీల్లో ఉదయం 10 గంటలకు నిర్దేశిత బ్యాంకర్లు చేసే ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు హాజరు కావాలని ఆయన సూచించారు.

## నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి



**శాంతిపురం :** డీలర్ల దగ్గరికి వచ్చే ప్రతి లబ్ధిదారుడికీ క్యాష్‌లెస్ లావాదేవీలపై అవగాహన పెరిగే విధంగా వారిని ప్రోత్సహించాలని తహసీల్దార్ శ్రీనివాసులు డీలర్లకు సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ నుంచి 10వ తేదీలోపు రేషన్ కార్డు దారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. వందశాతం బయోమెట్రిక్ ద్వారానే సరుకులు అందించాలన్నారు. ప్రతి నెల 15 నుంచి 25 లోపు సరుకులకు డీడీలు తీసి డిప్యూటీ తహసీల్దార్లకు అందించాలన్నారు.

## వాహనచోదకులకు అవగాహన

**శాంతిపురం :** రోడ్డు ప్రమాదాలపై వాహన చోదకులకు ఎస్ఐ వెంకటశివ అవగాహన కల్పించారు. బుధవారం శాంతిపురం పెట్రోల్ బంకు వద్ద వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలపై ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఒకే ద్విచక్ర వాహనంలో ముగ్గురు ప్రయాణించడం, మితిమీరిన వేగంగా వెళ్ళడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాంటి వాటిని వాహనచోదకులు మానుకుంటే ప్రమాదాలు నివారించవచ్చన్నారు.

## తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఎదగాలి



**రామకుప్పం :** విద్యార్థులు తల్లిదండ్రులు, గురువుల ఆకాంక్షలకు అనుగుణంగా బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎస్ఐ సురేష్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పట్రనారాయణ కోరారు. ఎస్ఐ సురేష్‌బాబు దత్తత తీసుకున్న విజలాపురం కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలలో మౌళిక వసతులు మెరుగుపరుస్తామన్నారు.

## దొరికిన బంగారు బ్రాస్‌లైట్ పోలీసులకు అప్పగింత



**రామకుప్పం :** రామకుప్పా నికి చెందిన కేబుల్ నెట్‌వర్క్ కార్మికుడు కార్తీక్ తన నిజాయితీ చాటాడు. కార్తీక్ బుధవారం సాయంత్రం కేబుల్ చార్జీలు వసూలు చేసేందుకు బయలుదేరాడు. ఆటోస్టాండు సర్కిల్ వద్ద రోడ్డుపై బంగారు బ్రాస్‌లైట్ అతనికీ కన్పించింది. దానిని తీసుకుని వెంటనే ఎస్ఐ సురేష్‌కు అప్పగించారు. ఆ బ్రాస్‌లైట్ 16.70 గ్రాములు కలిగి సుమారు రూ. 50 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కార్తీక్‌ను ఎస్ఐతోపాటు పోలీసు సిబ్బంది ప్రశంసించి బహుమతి అందజేశారు. బ్రాస్‌లైట్ పోగొట్టుకున్న వారు పోలీసుస్టేషన్ కు వచ్చి ఆధారాలు చూపి తీసుకెళ్లాలని వారు చెప్పారు.

## ఎల్లమ్మదేవి ఆలయంలో విశేష పూజలు

**శాంతిపురం :** గురుమూర్తి ఎల్లమ్మ దేవి ఆలయంలో బుధవారం ఆలయ ధర్మకర్తలు నాగమ్మ, చెంగప్ప ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. బ్రహ్మోత్సవాలు జరిగి మూడు నెలలు కావడంతో అమ్మవారిని వేద పండి తులు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. హోమాలు నిర్వహించారు.

## దళవాయికొత్తపల్లె చెరువు వద్ద పూజలు



దళవాయికొత్తపల్లె చెరువులో పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

**కుప్పం రూరల్ :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుప్పం పరిసర ప్రాంతాల్లోని చిన్నచిన్న చెరువులు, కుంటలు నిండి దళవాయికొత్తపల్లె చెరువులో నీరు చేరింది. దీంతో కుప్పం జడ్పీటీసీ రాజ్‌కుమార్, దళవాయికొత్తపల్లె సర్పంచ్ మణి చెరువు వద్ద అర్చకుడు సోము చేతుల మీదుగా పూజలు చేపట్టారు. కృష్ణదాసనపల్లె చెరువు నిండిపొంగింది. అలాగే ఉర్లవోబనపల్లె వద్ద ఉన్న చిన్నచిన్న చెరువులు నిండి రోడ్డుపై ప్రవహించింది. చెక్కునత్తం కూసూరు వద్ద వర్షంపడి చెరువుకట్ట తెగిపోయి నీరు పొంగడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, ఎంపీటీసీ కస్తూరివేలు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు సతీష్, వార్డు మెంబర్ నాను, హేమంత్, వరదరాజులు, ఎంపీటీసీలు అమ్ముతిమ్మప్ప, సుబ్బు, దయ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు

**రామకుప్పం :** రెస్కో పరిధిలో వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని రెస్కో ఏండీ షణ్ముగం, డైరెక్టర్లు సీతాపతి, చలపతి, రామూర్తి, శ్రీనివాసులు, తిరుపతి తెలిపారు. విద్యుత్ లోక్‌అదాలత్ నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ లో వోల్టేజీ నివారణకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాడకంలో లేని 58 సర్వీసులను శాశ్వతంగా రద్దు చేశామని, తద్వారా రూ. 2.16 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో ఏడీఈ మదన్ మోహన్, ఎస్వో మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

## వర్షాలకు ప్రధాన రహదారి కోత



వర్షాలకు కోతకు గురైన పేర్నాంబట్ ప్రధాన రహదారి

**వి.కోట :** ఇటీవల కురిసిన వర్షాలకు వి.కోట - పేర్నాంబట్ ప్రధాన రహదారి కోతకు గురైంది. వారం రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు ఇరువైపులా కోసుకుపోయింది. బంగళాఊరుమిట్టలో రహదారి పూర్తిగా గుంతలు పడి వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. హనుమంతనగర్, మంగాళ్ళఊరు, ఓగు, సుద్దులకుప్పం క్రాస్ వద్ద రోడ్డు ధ్వంసమైంది. అక్కడక్కడా రహదారి గుంతలమయం కావడంతో రాత్రివేళ వాహనదారులు వాటిని గమనించకుండా ప్రమాదాలకు గురౌతున్నారు. వి.కోట నుంచి తమిళనాడు సరిహద్దు వరకు సుమారు 24 కిలోమీటర్లు ఉన్న ఈ రహదారి పూర్తిగా పాడైంది. ఈ మార్గాన్ని ఇటీవల జాతీయ రహదారిగా మార్పుచేసినా అటు తమిళనాడు, ఇటు కర్నాటక రాష్ట్రాలు వారి ప్రాంతాల్లో రోడ్డును వెడల్పు చేసి ఆధునీకరించారు. అయితే మన రాష్ట్ర సరిహద్దుల్లో మాత్రం రహదారి అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటి వరకూ మూడు పర్యాయాలు ఈ రహదారికి టెండర్లు జరిగినా పనులు మాత్రం ఆచరణకు నోచుకోలేదు అధికారులు స్పందించి పేర్నాంబట్ రహదారిని ఆధునీకరించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు, రేపు రెవెన్యూ గ్రామ సభలు

**కుప్పం:** కుప్పం మండలంలో గురు, శుక్ర వారాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దారు మునినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలను, పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించిన సమస్యలను గ్రామ సభల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## బెల్టు దుకాణంపై దాడి



**కుప్పం:** మల్లానూరు పంచాయతీలో బుధవారం ఎక్సైజ్ పోలీసులు బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పొన్నాంగూరు గ్రామానికి చెందిన నజీర్ అనే వ్యక్తి వద్ద పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని బెల్టు దుకాణాన్ని సీజ్ చేశారు. నజీర్‌పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఈ దాడుల్లో ఎస్ఐలు వీరాస్వామి, సూర్యప్రకాష్, హెడ్‌కానిస్టేబుల్ శ్వేత, వెంకటేశ్, జయశంకర్‌లు పాల్గొన్నారు.

## కృష్ణదాసనపల్లెలో సిమెంటు రోడ్లు ప్రారంభం

**కుప్పం రూరల్ :** కుప్పం మండలం కృష్ణదాసనపల్లె పంచాయతీ పరిధిలో రూ. 67 లక్షలతో సిమెంటు రోడ్డు పనులను సర్పంచ్ మహేంద్ర బుధవారం ప్రారంభించారు. సీఎం నిధులతో రోడ్డుకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంజునాథ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గడ్డపారల పంపిణీ



**శాంతిపురం :** మండలంలోని కడపల్లె, సొన్నేగానిపల్లె పంచాయతీల్లో బుధవారం ఉపాధి హామీ కూలీలకు టార్పాలిన్, గడ్డపారల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లు కళావతి, నారాయణప్ప, జయంతి, పురుషోత్తం, ఎంపీటీసీలు వసంత, కోళ్ళవెంకటేశ్, రమేష్‌రెడ్డి, టీడీపీ నేతలు మునెప్ప, నాగభూషణం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సినిమాగైడ్

| | | |
|---|---|---|
| శ్రీమహాలక్ష్మి | : | దండుపాళ్యం-2 |
| లక్ష్మీ మూవీలాండ్ | : | ఫిదా |
| ఎస్ఆర్ఎం | : | నిన్నుకోరి |
| మురుగన్ | : | మాయామాల్ |

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 3, 8**


**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.


**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.


**మిథునరాశి: (మే21-జూన్21):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.


**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.


**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.


**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.


**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వాములు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.


**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.


**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.


**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

## సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయండి ● డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయగౌరి ఆదేశం

**చిత్తూరు టౌన్:** మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) డాక్టర్ విజయగౌరి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం 6 గంటలకు డీఎంఅండ్‌హెచ్‌వో తన చాంబర్‌లో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం ఆశించిన స్థాయిలో జరగడం లేదంటూ పలు మండలాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, దీనిని మరింత స్పీడుగా చేపట్టి అర్హులైన పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ అందేటట్లు చూడాలన్నారు. పర్యవేక్షణ అధికారులు పీహెచ్‌సీలలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాల తీరుతెన్నులను పరిశీలించాలని, చిన్నపాటి దద్దులు, జ్వరం రావడం సాధారణమనే విషయాన్ని గ్రామాలలోని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రధానంగా డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా చూడాలని, దోమల నివారణ, పారిశుధ్య మెరుగుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

సమావేశంలో జిల్లా క్షయనివారణ శాఖాధికారి డాక్టర్ రమేష్‌బాబు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామ్‌నారాయణ రెడ్డి, జిల్లా మలేరియాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, యునిసెఫ్ ప్రతినిధి డాక్టర్ వివేక్ కుమార్, జిల్లా బాలల ఆరోగ్య రక్ష జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, డెమోలు నిర్మల, శాంతమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు డీఏ మంజూరు

## అక్టోబర్‌లో చెల్లింపులు

**చిత్తూరు కలెక్టరేట్:** ప్రభుత్వ ఉద్యోగులకు గత ఏడాది జూలై ఒకటి నుంచి పెండింగ్‌లో ఉన్న డియర్‌నెస్ అలవెన్సు (డీఏ)లో భాగమైన 3.668 శాతం డీఏను మంజూరు చేస్తూ రాష్ట్ర ఖజానా శాఖ జీవో విడుదల చేసింది. ఉద్యోగులకు మూలవేతనంపై ప్రస్తుతం ఇస్తున్న 18.340 శాతం డీఏని 22.008 శాతం పెంచుతూ, ఇది 2016 జూలై ఒకటి నుంచి వర్తిస్తుందని ఆర్థికశాఖ జీవో 140లో పేర్కొంది. పెన్షనర్లకు సైతం ఇది వర్తిస్తుందని బుధవారం విడుదల చేసిన జీవో (నెం.14)లో ప్రభుత్వం పేర్కొంది. ఇందువల్ల జిల్లాలోని 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు, 28వేల మంది పింఛనుదారులకు సౌలభ్యం కలగనుంది. దాదాపు 14 నెలల డీఏ చేతికి అందనుంది. పెంచిన డీఏను సెప్టెంబరు నుంచి అక్టోబరు నెలలో పొందే వేతనంతో కలిపి చెల్లిస్తారు. 2016 జూలై 1 నుంచి 2017 ఆగస్టు 31 వరకు డీఏ బకాయిలను ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో అక్టోబర్ నెలలో జమచేస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 31కి ముందు పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు డీఏ బకాయిలను నగదు రూపంలో చెల్లిస్తారు. 2004 సెప్టెంబరు ఒకటి తర్వాత నియమితులై సీపీఎస్ పరిధిలో వున్న ఉద్యోగులకు డీఏ అరియర్స్ పది శాతాన్ని వారి ఖాతాలో జమచేసి మిగతా 90శాతం మొత్తాన్ని నగదురూపంలో అక్టోబర్‌లో చెల్లిస్తారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు సైతం వర్తిస్తాయి. పెన్షనర్లకు అక్టోబర్‌లో చెల్లించే సెప్టెంబర్ నెల వరకు 14 నెలల డీఏ నగదురూపంలో ఇస్తారు.

# శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.48 కోట్లు

**తిరుమల:** తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.3.48 కోట్ల ఆదాయం లభించింది. మంగళవారం వచ్చిన కానుకలను బుధవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ పథకాలకు బుధవారం పలువురు దాతలు రూ.12.5 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.11.5 లక్షలు, విద్యాదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

# స్వాతంత్ర్య దిన వేడుకలకు రూ.కోటి విడుదల

**చిత్తూరు కలెక్టరేట్:** తిరుపతి తారకరామా స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించింది. దీనిని ఖజానాశాఖ విడుదల చేసింది.

# మధుమేహంపై తిరుపతి డాక్టర్‌కి జాతీయ అవార్డు


డాక్టర్ కృష్ణ ప్రశాంతి

**తిరుపతి రూరల్:** మధుమేహ వ్యాధి చికిత్సతో పాటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను తిరుపతికి చెందిన సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ పెన్నా కృష్ణ ప్రశాంతికి జాతీయ అవార్డు ప్రకటించారు. న్యూఢిల్లీకి చెందిన మధుమేహ పరిశోధన, అధ్యయన మండలి (ఆర్‌ఎస్‌ఎస్‌డిఐ) దేశ వ్యాప్తంగా 16 మందిని ఈ పురస్కారాలకు ఎంపిక చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణ ప్రశాంతికి అవార్డు ప్రకటించారు. 17 ఏళ్లుగా ఆమె మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. దీనిపై అనేక పరిశోధనా పత్రాలు ప్రకటించారు. కాగా నవంబర్ 3న భువనేశ్వర్‌లో జరిగే ఒక కార్యక్రమంలో ఈ అవార్డు బహూకరిస్తారు.

# 19న అండర్-14 బాలుర ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

**తిరుపతి (క్రీడలు):** అండర్-14 బాలుర జిల్లా జట్టును ఈనెల 19న ఎంపిక చేస్తామని జిల్లా ఫుట్‌బాల్ సంఘ జిల్లా కార్యదర్శి జగన్నాథరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2003 జనవరి ఒకటో తేదీ తర్వాత 2004 డిసెంబర్ 31వ తేదీకి ముందు జన్మించిన వారు అర్హులని తెలిపారు. వయస్సు ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డు ఒరిజినల్‌తో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ మైదానానికి రావాలన్నారు. ఎంపికైన జిల్లా జట్టు, ఈనెల 21 నుంచి 23 వరకు అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్‌ఫోన్ నెం.9177142739ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# మార్కెట్ ధరలు

### తిరుపతి బులియన్

| | |
|---|---|
| 24 క్యారెట్ల అపరంజి | బంగారు |
| 10గ్రాముల ధర | రూ.39,680 |
| 22 క్యారెట్ల ఆర్నమెంటు | బంగారు |
| గ్రాము ధర | రూ.2,748 |
| రిటైల్ వెండి గ్రాము ధర | రూ.41.30 |


### మదనపల్లెలో

**పట్టుగూళ్ల ధరలు**

| | |
|---|---|
| కనిష్ఠం | 360.10 |
| గరిష్ఠం | 374.00 |
| సగటు | 337.40 |

**టమోటా ధరలు**

| | |
|---|---|
| మొదటి రకం | |
| కనిష్ఠం | 40.00 |
| గరిష్ఠం | 48.00 |
| రెండో రకం | |
| కనిష్ఠం | 26.00 |
| గరిష్ఠం | 38.00 |


కోడిగుడ్లు (నెక్)

| | |
|---|---|
| రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు) | 390.00 |
| చెన్నై | 397.00 |

# పోలీసుల స్వాహాయణంపై ఎస్పీ విచారణ

## ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

**చిత్తూరు టౌన్:** 'ఇదేం బుద్ధి.... వాహనాల పేరిట పోలీసుల స్వాహాయణం' శీర్షికన 14వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఉన్నతాధికారి స్పందించారు.బుధవారం ఎస్పీ రాజశేఖర్ బాబు తన ఛాంబర్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను, సిబ్బందిని విచారించారు. వాహనం రోడ్డు ప్రమాదానికి ఎలా గురైంది, ఎవరి తప్పు, రిపేరుకు సంబంధించి బిల్లులు ఏమైనా పెట్టారా, డ్రైవర్ కన్నయ్య వద్ద నగదు ఏమైనా తీసుకున్నారా, రోడ్డు ప్రమాదానికి కారకుడైన వాహనదారుడిని నగదు డిమాండ్ చేశారా తదితర విషయాలను విచారించారు.అలాగే కొందరు పోలీసు అధికారులు ప్రభుత్వ క్వార్టర్స్‌లో నివాసం వుంటూ హెచ్ఆర్‌ఏ పొందుతున్నట్లు వచ్చిన ఆరోపణలపైనా విచారించారు.

# 18న జూనియర్ బాల బాలికల త్రోబాల్ జిల్లా జట్ల ఎంపిక

జూనియర్ బాల బాలికల త్రోబాల్ జిల్లా జట్లను 18న ఎంపిక తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూలులో ఎంపిక చేస్తామని ఆ సంఘ జిల్లా నిర్వాహక కార్యదర్శి కిరణ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్టు ఈనెల 20న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి జట్టు ఎంపికకు హాజరవుతుందన్నారు. 2000 జనవరి ఒకటి తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. 18న ఉదయం 9 గంటలకు వయస్సు ధ్రువీకరణపత్రం తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్‌ఫోన్ నెం.8801701717, 9177931531లను సంప్రదించాలన్నారు.

# కపిలేశ్వరాలయంలో రేపటి నుంచి లక్ష కుంకుమార్చన

**తిరుపతి (సాంస్కృతికం):** కపిలేశ్వరాలయంలో కామాక్షి అమ్మవారికి శుక్రవారం లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం విఘ్నేశ్వరపూజతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. 8.30 నుంచి 11.30 గంటల వరకు మొదటి విడత కుంకుమార్చన నిర్వహిస్తారు. ఆ తర్వాత నైవేద్యం, హారతి ఉంటాయి. తిరిగి సాయంత్రం 4 నుంచి 6వరకు రెండో విడత కుంకుమార్చన జరుగనుంది. అనంతరం నివేదన, దీపారాధన, హారతి. సాయంత్రం 6.30 నుంచి స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తారు. కాగా టీటీడీ ఆర్జితసేవగా నిర్వహిస్తున్నందున గృహస్థులు (ఇద్దరు) రూ.200 చెల్లించి ఇందులో పాల్గొన్న వారికి లడ్డూ, కుంకుమ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## తిరుపతి సైన్స్ మ్యూజియానికి

# 70 ఎకరాల టీటీడీ భూమి

### లీజుపై కేటాయింపునకు ప్రభుత్వ అనుమతి

**ఆంధ్రజ్యోతి, చిత్తూరు:** తిరుపతి నగరంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు అవసరమైన 70 ఎకరాల టీటీడీ భూమిని కేటాయించేందుకు రాష్ట్రప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది జనవరి మొదటి వారంలో తిరుపతిలో జరిగిన నాలుగవ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్థాయి సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వంతో కలసి సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న ఈ సైన్స్ మ్యూజియం కోసం తిరుపతిలో అనువైన స్థలాన్ని ఎంపిక చేసే విషయమే ముఖ్యమంత్రి గతేడాది డిసెంబరు 27వ తేదీన తిరుపతిలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా తిరుమల గిరుల పాదాల చెంత తిరుపతిలో టీటీడీకి చెందిన 70 ఎకరాల భూమి అనువుగా వుంటుందని భావించిన ఆయన సంబంధిత భూములను సైన్స్ మ్యూజియం కోసం లీజుపై కేటాయించాల్సిందిగా టీటీడీ ఈవోను ఆదేశించారు. దానికనుగుణంగా ఈవో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ముఖ్యమంత్రి హామీ, ఆయనిచ్చిన ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం తిరుపతి నగరం 588-ఏ సర్వే నంబరులోని 50.96 ఎకరాలు, అలాగే 589 సర్వే నంబరులోని 19.15 ఎకరాలు కలిపి మొత్తం 70.11 ఎకరాల టీటీడీ భూమిని లీజుపై సైన్స్ మ్యూజియం నిర్మాణానికి కేటాయించేందుకు టీటీడీ ఈవోకు అనుమతినిస్తూ రాష్ట్ర రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్‌సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## విద్యాపీఠంలో యూఎస్ఏ పరిశోధకులు



**తిరుపతి రూరల్:** తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠాన్ని యూఎస్ఏకు చెందిన మహర్షి వేదిక్ యూనివర్సిటీ పరిశోధకులు బుధవారం సందర్శించారు. యూఎస్ఏ నుంచి వచ్చిన డాక్టర్ అలారిక్, డాక్టర్ గ్రెగ్, డాక్టర్ రెబెక్కా, డాక్టర్ గుథెసా, డాక్టర్ ఎలిసన్‌లు ఈ సందర్భంగా విద్యాపీఠం విద్యార్థులు, ఆచార్యులతో ముఖాముఖి నిర్వహించారు. వారు మాట్లాడుతూ యోగా ద్వారా ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. మేధస్సును పెంచడం, స్థిరత్వం కలిగించడంలోనూ యోగా క్రియాశీలకమని అన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య మురళీధరశర్మ, డీన్ ఆర్ఎల్ఎన్ శాస్త్రి, రిజిస్ట్రార్ ఆచార్య ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రూప్-1 పరీక్షలు

● ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష

**తిరుపతి (జీవకోన):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు గురువారం నుంచి ర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రజియాబేగం తెలిపారు. బుధవారం తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్స్‌లో, ఏపీపీఎస్సీ ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఇందుకు తిరుపతిలోని పద్మావతీ పీజీ-డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తిరుపతిలో 831 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతాయని, అభ్యర్థులను 9:45 గంటల వరకు లోనికి అనుమతిస్తామని చెప్పారు. అభ్యర్థులు ఒంటిగంట వరకు పరీక్షా కేంద్రాల్లోనే ఉండాలన్నారు. 17వ తేదీన జనరల్ ఇంగ్లీష్, 19న పేపర్-1, 21న పేపర్-2, 23న పేపర్-3, 26న పేపర్-4, 28న పేపర్-5 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షల నిర్వహణపై ఎలాంటి సందేహాలున్నా సబ్‌కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెంబర్లు 9493224133, 8498098233లలో సంప్రదించాలని చెప్పారు. లైజాన్ అధికారిగా ఏర్పేడు తహశీల్దారు శేషగిరిరావును నియమించామని, పరీక్షాకేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ తహశీల్దారు రాజగోపాల్, డీటీలు ఉషారాణి, రోశయ్య పాల్గొన్నారు.

# స్కావెంజర్స్ కాలనీలో ఉద్రిక్తత



స్కావెంజర్స్‌కాలనీలో నిరసన తెలుపుతున్న మహిళలు



ఇళ్లు ఖాళీచేసి ప్రభుత్వం చూపించిన గృహానికి వెళుతున్న స్కావెంజర్స్‌కాలనీ వాసి రాములమ్మ

● ఆరు ఇళ్లు ఖాళీ చేసిన కాలనీవాసులు
● మిగిలిన వారి అభ్యంతరంతో వివాదం

**తిరుపతి నగరం:** తిరుపతి స్కావెంజర్స్ కాలనీలో బుధవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. అధికారులు, కాలనీవాసులకు మధ్య వాగ్వాదం పెరగడంతో పోలీసులు రంగం ప్రవేశం చేయాల్సివచ్చింది. కాలనీని ఖాళీ చేయించి బహుళ అంతస్థుల నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా నివాసాలను కూల్చేందుకు అధికారులు ప్రయత్నించగా పలువురు అడ్డుకున్నారు. ఇది వివాదానికి దారితీసింది. తిరుపతి నగరంలోని స్కావెంజర్స్‌కాలనీ స్థానంలో బహుళ అంతస్థుల నిర్మాణాలను చేపట్టేందుకు కొంతకాలంగా ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ ప్రతిపాదనపై సానుకూలంగా కొందరు, ప్రతికూలంగా మరికొందరు విడిపోయారు. సుమారు 140 మంది బహుళ అంతస్థుల నిర్మాణానికి అనుకూలంగా ఒప్పందం కుదుర్చుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. పదిశాతం మినహా కాలనీ వాసులంతా సానుకూలంగానే ఉన్నారని వారు పేర్కొన్నారు. మరో వంద మంది అభిప్రాయాలపై స్పష్టత లేదని తెలుస్తోంది. దీంతో సానుకూలంగా ఉన్నవారినే ఎంపిక చేసుకుని బహుళ అంతస్థుల నిర్మాణానికి యంత్రాంగం ప్రణాళిలను రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐదున్నర ఎకరాల పరిధిలోని కాలనీలో.. తొలుత రెండున్నర ఎకరాలకే అపార్ట్‌మెంట్ తరహా నిర్మాణాలపై దృష్టి పెట్టింది. రెండున్నర ఎకరాల పరిధిలోని 140 మందిని మెప్పించి, వారితో ఒప్పంద పత్రాలను పొందినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో 39 మందికి స్కావెంజర్స్‌కాలనీ సమీపంలోనే తాత్కాలిక గృహాలను నిర్మించారు. మిగిలిన వారికి అవిలాల గృహాల్లో కేటాయించారు. కాలనీ వాసులతో మరోసారి సానుకూల వాతావరణంలో చర్చించి, వారికి కేటాయించిన గృహాలకు తరలించే క్రమంలో అధికారులు అనుసరించిన విధానాల్లో లోపాలు తలెత్తాయి. చాలా మంది ఖాళీ చేయకముందే ఎక్స్‌కవేటర్లతో నివాసాలను కూల్చేందుకు బుధవారం అధికారులు సిద్ధమయ్యారు. తాము ఖాళీ చేసేది లేదంటూ మహిళలు అడ్డుకున్నారు. అధికారులకు తమ వాదన వినిపించగా.. ఒప్పంద పత్రాలను ఇచ్చేశాక అడ్డుకుంటే ఎలాగని అధికారులు ప్రశ్నించారు. యంత్రాలను వెనక్కి తీసుకెళ్లాలని స్థానికులు తేల్చిచెప్పారు. బహుళ అంతస్థుల నిర్మాణాలపై సానుకూలంగా ఉన్న కొందరు.. తమ నివాసాలను కూల్చితే అభ్యంతరం లేదంటూ అధికారులపై ఒత్తిడి తేవడంతో గందరగోళంగా మారింది. ఈ వివాదంపై తిరుపతి నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ అధికారి గుణశేఖర్ వివరణ ఇస్తూ.. ప్రభుత్వ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించి, కోరుకున్న వారి గృహాలను మాత్రమే కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈరకంగా ఆరు గృహాలను తొలగిస్తున్నామని తెలిపారు.

# రూ.22 కోట్లతో తిరువేంకటపథం

● జోరుగా మూడో దశ రింగ్ రోడ్డు పనులు
● ఏడాదిన్నర కాలంలో రహదారి నిర్మాణం
● మరింత తగ్గనున్న ట్రాఫిక్ సమస్య

**తిరుమల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి):** తిరుమలలో రూ. 22 కోట్ల వ్యయంతో తిరువెంకటపథం మూడో ఫేజ్ రింగు రోడ్డు పనులను టీటీడీ పునఃప్రారంభించింది. ఏడాదిన్నర కాలంలో జాతీయ స్థాయిలో ఈ రహదారిని రూపొందించనుంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే తిరుమలలో ట్రాఫిక్ సమస్యలు మరింత తగ్గనున్నాయి పదిరోజుల క్రితమే గోగర్భం జలాశయం వద్ద నుంచి పనులు మొదలయ్యాయి.

తిరుమలలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టీటీడీ ఐదేళ్ళ క్రితం అవుటర్ రింగురోడ్డు నిర్మాణానికి సంకల్పించింది. తిరుమలకు ముఖద్వారమైన గరుడాద్రినగర్ టోల్‌గేట్ నుంచి ప్రారంభించి శ్రీవారి ఆలయానికి తూర్పు వైపుగా, ఉత్తరం, పడమర, దక్షిణ దిశలలో రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని టీటీడీ నిర్ణయించింది. తిరుమల మొత్తం కవర్‌చేస్తూ వలయాకారంలో దాదాపు 12కిలోమీటర్ల పొడవుతో రోడ్డు ఏర్పాటు చేయడానికి నమూనాలు రూపొందించారు. అయితే ఒక్కసారిగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తిచేయడం అసాధ్యమని భావించి అనుభవజ్ఞులతో చర్చించి విడతల వారీగా పూర్తిచేయడానికి నిర్ణయించింది. 2011లో తొలివిడతగా జీఎన్సీ నుంచి శ్రీకారం చుట్టింది. దాదాపు రెండు కిలోమీటర్లతో ఫస్ట్ ఫేజ్‌ను పూర్తిచేసింది. తిరుమల వచ్చే వాహనాలను ఆ మార్గంలో మళ్లించి ట్రాఫిక్‌ను కొంతవరకు క్రమబద్ధీకరించారు. ఆ తరువాత 2013లో కిలోమీటర్‌పైగా పొడవుతో రెండో ఫేజ్ ప్రారంభించి గోగర్భం జలాశయం వద్ద పాపవినాశనం వెళ్లే మార్గాన్ని కలుపుతూ రింగ్‌రోడ్‌ను నిర్మించారు. దీంతో రద్దీ సమయాల్లో, పర్వదినాల్లో సగం ట్రాఫిక్ సమస్యలు తగ్గాయి. ముఖ్యంగా బ్రహ్మోత్సవాలలో గరుడసేవ రోజున ఈ రింగ్ రోడ్ వాహనాలకు ఎంతో అనుకూలంగా ఉంది. రెండేళ్ల క్రితమే మూడోఫేజ్ రింగురోడ్డు పనులు ప్రారంభించాలనుకోగా అనివార్య కారణాల వల్ల బ్రేక్ పడింది. ఆ తరువాత ఎట్టకేలకు తిరుమల జేఈవో శ్రీనివాసరాజు చేసిన ప్రతిపాదనతో ప్రస్తుతం టీటీడీ గత బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైదరాబాదుకు చెందిన కేసీవీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టెండర్‌ను దక్కించుకుని పదిరోజుల క్రితం పనులను ప్రారంభించింది. వచ్చే నెలాఖరులో జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వాహనాల పార్కింగ్ కోసం వీలైనంతవరకు రోడ్‌ను ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ విభాగం ఆ సంస్థను కోరింది. ఈ నేపథ్యంలో రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గోగర్భం జలాశయం కూడలి నుంచి 2.5 కిలోమీటర్ల పొడవుతో నారాయణగిరి విశ్రాంతి గృహసముదాయం(సరిగ్గా కృష్ణతేజ గెస్ట్‌హౌస్) వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. ఈ రోడ్ నిర్మాణ కాలవ్యవధి 18 నెలలు ఇచ్చారు. దీనిని రెండుగా విభజిస్తూ మధ్య డివైడర్ కూడా ఏర్పాటు చేయనున్నారు. మధ్యలో మక్కలు, విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేస్తారు. కాలువలకు పటిష్టమైన వంతెనలు నిర్మిస్తారు. ఈ పనులు పూర్తయితే తిరువెంకటపథం ప్రాజెక్టు మూడింతలు పూర్తయినట్లే. నాల్గో ఫేజ్ అటవీమార్గంలో వస్తుంది కాబట్టి భారీ వంతెనలతో నిర్మాణం చేపట్టవలసి వుంది. పూర్తిస్థాయి రింగురోడ్డు ఏర్పాటుకావడానికి మరో నాలుగు సంవత్సరాలు ఎదురుచూడాల్సిందే.



గోగర్భం జలాశయం వద్ద ప్రారంభమైన మూడో ఫేజ్ రింగు రోడ్డు పనులు



రాజగోపురంపై స్వర్ణ కలశాలకు మొక్కుతున్న ఈవో



యాగశాలలో హోమం చేస్తున్న వేదపండితులు



యాగశాలలో స్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు ధర్మేశ్వర గురుకుల్

## కాణిపాకంలో వైభవంగా పూర్ణాహుతి

# రాజగోపురంపై స్వర్ణ శిఖర ప్రతిష్ఠ

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బుధవారం పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నిర్వహించనున్న స్వర్ణశిఖర ప్రతిష్ఠలో భాగంగా ఆలయంలో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు చతుర్వేద పారాయణం, 9 గంటల నుంచి 10 గంటల వరకు ద్వితీయ కాల యాగశాల పూజ, ప్రధాన హోమం, పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. 10 గంటల నుంచి 10.30 గంటల వరకు మూలవర్లకు మహాకుంభాభిషేకం, 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నూతన స్వర్ణ శిఖర స్థాపన, 11.30 గంటల నుంచి మహా నివేదన, మంగళహారతి నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి తృతీయ కాల యాగశాల పూజ, ప్రధానహోమం, నాడీ సంధానం, తత్వార్చన, స్వర్శాహుతి, విశేష ద్రవ్యాహుతి, నివేదన, మహామంగళ హారతి, మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో పూర్ణచంద్రరావు, సర్పంచ్ మధుసూదన్ రావు, ఏసీ వెంకటేశ్, ఏఈవోలు కేవరావు,రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రమేశ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

**- ఐరాల(కాణిపాకం)**




## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల:** తిరుమల వేంకటేశ్వర స్వామిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మాజీ డీజీపీ దినేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి సెక్యూరిటీ డీఐజీ సత్యనారాయణ ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. వీరికి అలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి లడ్డూప్రసాదాలు అందజేశారు.



వేంకటేశ్వరుని ఆలయం ముందు మాజీ డీజీపీ దినేష్‌రెడ్డి



సీఎం సెక్యూరిటీ డీఐజీ సత్యనారాయణ



తెప్పోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

# నేత్రపర్వం... స్కంధుడి తెప్పోత్సవం



రథంపై ఊరేగుతున్న స్వామి, అమ్మవారు

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై ఉన్న కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక వార్షికోత్సవాలను పురస్కరించుకుని బుధవారం రాత్రి తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామిని సుందరంగా అలంకరించి మేళతాళాల మధ్య నారద పుష్కరిణికి తీసుకొచ్చారు. అక్కడ స్వామి అమ్మవార్లను తెప్పలపై అధిష్ఠింపజేసి కోనేరులో ఊరేగించారు. తెప్పలపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. కోనేటి చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్X దీపాలంకరణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్య నాయుడు, ఈవో భ్రమరాంబ, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామిని రథంపై అధిష్ఠింపజేసి చతుర్మాడ వీధుల్లో ఊరేగించారు. స్వామి అమ్మవార్లకు భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



పూజల్లో పాల్గొన్న గురవయ్య నాయుడు, భ్రమరాంబ తదితరులు

## వేరుశనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**రొంపిచెర్ల:** వేరుశనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారి సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చెంచమరెడ్డిగారిపల్లె వేరుశనగ పంటను ఆయన పరిశీలించి రైతులకు తగిన సూచనలు ఇచ్చారు. జిప్సం వాడకంతో వేరుశనగ విత్తనాల్లో నాణ్యతతో పాటు మంది దిగుబడి వస్తుందన్నారు. అంతర్ పంటల వల్ల క్రిమి కీటకాల ప్రభావం ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## అతివేగం.. ప్రాణాలకు ముప్పు


మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్

**పుంగనూరు:** యువత అతి వేగంతో వాహనాలు నడిపి విలువైన ప్రాణాలు కోల్పోవద్దని సీఐ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక గోకుల్ కల్యాణమండపంలో జరిగిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ లైసెన్స్ పొందాలని, హెల్మెట్ ధరించాలని, వాహనాన్ని అతి వేగంగా నడపడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనం, అడ్డంగా ఎదైనా వస్తే ప్రమాదాలు జరుగుతాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రమాదానికి కారణమైతే క్రిమినల్ కేసులు నమోదు తప్పవన్నారు. యువత ఖాళీ సమయంలో పోలీసులకు సహకరించాలని కోరారు. సీపీవోలుగా పని చేస్తే పోలీసు, హోంగార్డు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. సమావేశంలో ఎస్‌ఐ హరిప్రసాద్, పోలీసు సిబ్బంది, శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం


ప్రత్యేకాలంకరణలో రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి

**చౌడేపల్లె:** స్థానిక బజారువీధిలో వెలసిన వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం కృష్ణాష్టమి సందర్భంగా రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఉదయాన్నే అర్చకులు స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు కుమారస్వామి, లక్ష్మణాచార్యులు, కమిటీ సభ్యులు రంగనాథబాబు, రాజన్న, శ్రీధర్‌బాబు, వెంకటరత్నంనాయుడు, హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి ఊరేగింపు

**సదుం:** స్థానిక గార్గేయినది ఒడ్డున వెలసిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక మహోత్సవంలో భాగం బుధవారం స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేంగా ఆలంకరించి ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో ఉభయదారులు రామారెడ్డి కుటుంబం, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సోమల:** కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి నంజంపేట ఆంజనేయ స్వామి ఆలయంలో యాదవసంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుడి ఉత్సవమూర్తిని పల్లకిలో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

### సినిమా గైడ్

| | |
|---|---|
| వెంకటేశ్వర | ఫిదా |
| తాజ్‌మహల్ | జయ జానకి నాయక |
| గోకుల్ | నేనే రాజు నేనే మంత్రి |
| ఎంఎస్‌ఆర్ | లై |

# పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి డాక్టర్లు కావలెను!

### వైద్యులులేక ఇబ్బందులు పడుతున్న రోగులు ● నిరుపయోగంగా పరికరాలు




ప్రభుత్వాస్పత్రి వద్ద క్యూలో వేచివున్న రోగులు - నిరుపయోగంగా ఉన్న వార్మర్లు, ఫొటోథెరపీ పరికరాలు

**పుంగనూరు రూరల్:** ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు చేస్తున్న ప్రకటనలకు వాస్తవపరిస్థితిలో భిన్నంగా ఉందనడానికి పుంగనూరు ప్రభుత్వాస్పత్రే నిదర్శనం. 1950లో పుంగనూరు ప్రజల కోసం 50 పడకల ఆస్పత్రి నిర్మించినా ఇప్పటికీ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. అన్ని రకాల వైద్య సేవలు రోగులకు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ఆస్పత్రికి ప్రతిరోజు 200నుంచి 350 మంది రోగులు చికిత్స కోసం వస్తుంటారు. అన్ని రకాల మందు లున్నా డాక్టర్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో ఆప్తమాలజిస్ట్, డిప్యూటీ సివిల్ సర్జన్, గైనకాలజిస్ట్ మాత్రమే ఉన్నారు. ఆనస్తీషియన్ తిరుపతి నుంచి ప్రతి రోజు రావడంతో రోగులకు అందుబాటులో లేనికారణంగా సాయంత్రం చాలా కేసులు రెఫర్ అవుతున్నాయి. రెగ్యులర్ స్టాఫ్ నర్సులు ముగ్గురు, ఒక కాంట్రాక్టు నర్సు పనిచేస్తున్నారు. తగినంతమంది నర్సులు లేకపోవడంతో సెలైన్‌బాటిళ్లు స్వీపర్లు ఏర్పాటు చేస్తున్నారు. డిప్యుటేషన్‌పై డాక్టర్లును నియమిస్తున్నా వారు నెల, రెండు నెలలు పనిచేసి వెళ్లిపోతున్నారు. ఉన్నతాధికారులు ఆస్పత్రి తనిఖీలు చేసినప్పుడు ఈ విషయాన్ని విన్నవించినప్పుడు త్వరలోనే డాక్టర్లను నియమిస్తామని చెప్పడం తప్ప ఫలితంలేదు. చిన్న పిల్లలకు వైద్యం చేయడానికి లక్షలు విలువ చేసే వార్మర్‌లు, ఫొటోథెరపీ పరికరాలు ఉన్నా డాక్టరు లేకపోవడం తో పరికరాలు నిరుపయోగంగా దర్శనం ఇస్తున్నాయి. వీటితోపాటు అదునాతన ఎక్సరేప్లాంటు, ఈసీజీ మరమ్మతుకు గురవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్యం అందించడానికి తగినంతమంది డాక్టర్లు, సిబ్బందిని ప్రభుత్వం నియమించాల్సిన అవసరం ఉంది.

# బయోమెట్రిక్‌తోనే ఎరువులు విక్రయించండి


డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శివకుమార్

**పుంగనూరు రూరల్/రామసముద్రం:** బయోమెట్రిక్ పద్ధతితోనే ఎరువులు విక్రయించాలని పుంగనూరు ఏడీఏ శివకుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో జరిగిన క్రిమి సంహారక మందులు, ఎరువుల డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణం ముందు ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎరువులు తీసుకున్న రైతులకు బిల్లు రసీదు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, నాసిరకమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏవో జ్యోతమ్మ పాల్గొన్నారు.● రామసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన డీలర్ల సమావేశంలో ఏడీఏ శివకుమార్‌రాజు మాట్లాడుతూ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) ద్వారా ఎరువులు రైతులకు అందజేయాలని సూచించారు. బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ఆన్‌లైన్ విక్రయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బిల్ బుక్కు తప్పని సరిగా నిర్వహించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో ఏవో సంధ్య, ఏఈవో యాసిన్, డీలర్లు పాల్గొన్నారు.

# భూములకు పట్టాలివ్వాలంటూ ధర్నా


తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళితులు

**రామసముద్రం:** తమ అనుభవంలో ఉన్న భూములకు పట్టాలివ్వాలంటూ బుధవారం రామసముద్రం తహసీల్దారు కార్యాలయం ఎదుట వ్యవసాయ శ్రామిక యూనియన్ ఆధ్వర్యంలో దళిత రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చెంబకూరు పరిధిలో సర్వే నెంబరు 120లో 24 ఎకరాలు, 1/10లో దాదాపు 390.72 ఎకరాలు ప్రభుత్వ అనాధీన భూమి ఉందన్నారు. వంశపారంపర్యంగా అనుభవించుకుంటుండగా 1986 జూలై 10న అప్పటి మండల రెవెన్యూ అధికారి మోహన్ దరఖాస్తు పట్టాలను పంపిణీ చేశారన్నారు. కాగా చెంబకూరు మాలపాళ్యం, ఇందిరాపురానికి చెందిన 16 మంది దళిత రైతులకు సంబంధించి అప్పట్లో రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయకపోవడంతో పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పటి వరకు మంజూరు చేయలేదన్నారు. ఆ భూముల్లో బోర్లు వేసుకుని సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మదనపల్లె సబ్‌కలెక్టర్, జేసీ, కలెక్టర్, ముఖ్యమంత్రి కార్యాలయాలకు ఫిర్యాదులు చేయగా వారు ఆదేశాలిచ్చిన రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. తహసీల్దారు రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లా అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో వ్యవసాయ శ్రామిక యూనియన్ అధ్యక్షుడు గుర్రప్ప, రామప్ప, రామకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మె


సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

**చౌడేపల్లె:** ఏఐజీడీఎస్‌యూ సూచించిన మేరకు కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని చౌడేపల్లె తపాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలుపు మేరకు గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలేశ్ చంద్ర జీడీఎస్ కమిటీ సిపార్సులు, ఏఐజీడీఎస్ సూచించిన సవరణలు అమలు చేయాలని కోరారు. అలాగే జీడీఎస్ సిబ్బందికి 8గంటలు పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో పుంగనూరు బ్రాంచి జీడీఎస్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, శివ, ముద్దప్ప, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ చెల్లింపులపై రేపటినుంచి జాతీయ సదస్సు

**పుత్తూరు:** పుత్తూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో 'భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు - సమస్యలు, సవాళ్లు ' అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ పేర్కొన్నారు. సెమినార్ కన్వీనర్‌గా రెడ్డినాయక్, కోకన్వీ నర్‌గా భాస్కర్ వ్యవహరిస్తున్నారన్నారు. గత సంవత్సరం నవంబర్‌లో నోట్ల రద్దు తరువాత ప్రభుత్వం నగదు రహిత చెల్లిం పులను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో డెబిట్, క్రెడిట్ కార్డులు, ఈ-వాలెట్ల వినియోగంలో సాధక బాధకాలున్నాయన్నారు. అందులోని సమస్యలు, సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై సదస్సులో చర్చిస్తామన్నారు. దేశంలోని వివిధ వర్సిటీలు, డిగ్రీ కళాశాలల నుంచి ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై పరిశోధన వ్యాసాలు, పత్రసమర్పణ చేస్తారన్నారు.

## మౌలిక వసతులకు ప్రతిపాదనలు



ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ, ఎంఈవో

**పుత్తూరు రూరల్:** బాలికల విద్యా సంస్థలు, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంఈవో తిరుమల రాజు, ఎస్ఐ హనుమంతప్ప పుత్తూరులోని బాలికల విద్యాసంస్థలు, వసతి గృహాలను బుధవారం పరిశీలించారు. బాలికల జూనియర్ కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాల్లో స్నానపు గదులు, ప్రహరీ ఎత్తు పెంచడం, సీసీ కెమెరాల ఏర్పాటు, అలాగే మెయిన్ స్కూలులో తాగునీటి వసతితో పాటు అధునాతన మరుగుదొడ్లు నిర్మించాలని గుర్తించారు. కార్యక్రమంలో ఎస్సీ, బీసీ వసతి గృహాల వార్డెన్లు చంద్రకళ, స్వరూప, జయకుమారి, భాను, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుసుమ పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తను తొలగించాలంటూ ధర్నా



వైద్యాధికారికి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

**వెదురుకుప్పం:** వెదురుకుప్పం మండలం చవటగుంట ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఆశ కార్యకర్త గీతను తొలగించాలంటూ దళిత సంఘాల మహిళలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఆర్‌కండిగ దళిత మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా కులం పేరుతో దూషించిందని చెప్పారు. అనంతరం పచ్చికాపల్లం ప్రాథమిక వైద్యాధికారి నరసింహులుకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పడంతో వారు వెనుదిరిగారు.

## రామగిరి హుండీ ఆదాయం రూ.5.50 లక్షలు

**పిచ్చాటూరు:** మండలంలోని రామగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు జరిగింది. ఆడికృత్తిక సందర్భంగా రూ.5.50 లక్షలు లభించినట్టు ఈవో రవీంద్రరాజు తెలిపారు. హుండీ ద్వారా రూ.3 లక్షలు, సేవా టికెట్ల ద్వారా రూ.2.20 లక్షలు, ఇతరాల ద్వారా రూ.30 వేలు వచ్చిందన్నారు. ఆడికృత్తిక ఉత్సవ నిర్వహణకు సహకరించిన గ్రామస్తులు, పోలీసులు, వైద్యసిబ్బంది, ప్రజాప్రతి నిధులకు ఈవో కృతజ్ఞతలు తెలిపారు. లెక్కింపులో సర్పంచ్ కుప్పస్వామిరెడ్డి, ప్రధాన అర్చకుడు శంకర్‌రాజు గురుకుల్ పాల్గొన్నారు.

# సీఎం పర్యటనతో జిల్లాకు మహర్దశ: ముద్దుకృష్ణమ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ

**పుత్తూరు:** స్వాతంత్ర్య దినోత్సవాలను తిరుపతిలో నిర్వహించడం వలన జిల్లాకు మహర్దశ కలిగిందని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ చెప్పారు. బుధవారం ఆయన పుత్తూరులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 71వ స్వాతంత్ర్య వేడుకలు జిల్లాలో నిర్వహించడం వలన పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులకు మోక్షం లభించనుందన్నారు. గాలేరు-నగరి పూర్తయితే తూర్పు మండలాలకు సాగునీరు అందించడమేగాక పుత్తూరు-నగరి మున్సిపాలిటీ లకు తాగునీటి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఇక పట్టణ ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. దీంతో నగరి, పుత్తూరు మున్సిపాలిటీలకు గృహాలు మంజూరు కావడమేగాక గతంలో నిర్మించుకున్న ఇళ్ల మరమ్మతులకు రూ.10 వేలు మంజూరు చేస్తారన్నారు. మండలాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్టీకి చెడ్డపేరు తెచ్చే జేబీ కమిటీలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ రత్నంభాస్కర్, కౌన్సిలర్లు రాజశేఖర్ వర్మ, ప్రసాద్‌నాయుడు, గోవర్ధన్, గోపి ఆచారి, ఆనంద్, రత్నం, పుత్తూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గణేష్, కరుణ, షణ్ముగరెడ్డి, శరవణ, నిండ్ర మండల పార్టీ అధ్యక్షుడు దశరథవాసు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి:ఎంపీపీ



మాట్లాడుతున్న ఎంపీపీ జనార్దన రాజు

**కార్వేటినగరం:** మండల పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ జనార్దన రాజు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులను కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎంపురం ఎంపీటీసీ సభ్యుడు రాధాకృష్ణ మాట్లాడుతూ డీఎంపురం, పాత డేరాకండ్రిగ, కరవాటి కండ్రిగ ఉన్నత పాఠశాలల్లో కొత్త బోర్లు వేయాలని కోరారు. అలాగే కేపీ అగ్రహారం, జాండ్లపేటల్లో తాగునీటి సమస్య ఉందని సర్పంచ్ భూపతి సభ దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో బైపాస్, ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తామని ఏఈ మధు చెప్పారు. ఆర్‌కేవీబీ పేట గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంకు, ఇందిరకాలనీలో మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ రూప కోరారు. కొటార్పేడు పంచాయతీలోని ఒంటిళ్ళవారిపల్లె - కనికాపురం రోడ్డుకు మరమ్మతులు ఎంపీటీసీ సభ్యురాలు సరస్వతమ్మ కోరారు. ఎంఎంవిలాసం పంచాయతీలో వైద్య సిబ్బంది, నర్సులు ఎప్పుడు వస్తారో తెలియదని సర్పంచ్ చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్ మాట్లాడుతూ నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ గృహాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈకి సూచించారు. ఎంపీడీవో రాజారావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు చెత్త తరలించాలని కార్యదర్శులను ఆదేశించారు. మండలంలో 2700 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా కేవలం 700 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయించడానికి కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. నీరు పడని బోర్లపై మూతలు వేయాలని వైస్ ఎంపీపీ రవికుమార్ రైతులను కోరారు. లేకపోతే చిన్నపిల్లలు పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఉపాధిహామీ పథకంలో పంట సంజీవిని గుంతలు తవ్వుకోవాలని ఏపీవో దేవరి కోరారు. చాలా గ్రామాల్లో విద్యుత్ లైన్లు ఇళ్లపై పోతున్నాయని వాటిని తొలగించాలని ఎంపీటీసీ సభ్యుడు దాము సభ దృష్టికి తెచ్చారు. చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్య సిబ్బంది కోరారు. కార్యక్రమంలో సీడీపీవో వినతిశ్రీ, ఎంఈవో విజయకుమార్, ఏఈలు మధు, సుగుణాకర్, మనోహర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాల్లో డ్వాక్రా సభ్యులు భాగస్వాములవ్వాలి



సూచనలిస్తున్న ఏపీఎం సుబ్బారెడ్డి

**వడమాలపేట:** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో డ్వాక్రా సభ్యులు భాగస్వాములు కావాలని వెలుగు ఏపీఎం సుబ్బారెడ్డి కోరారు. వడమాలపేట వెలుగు కార్యాలయంలో బుధవారం జరిగిన మహిళా సమాఖ్య మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా వ్యక్తిగత రుణాలను ఇస్తామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో అధికారులకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని కోరారు. ఇకపై ఒక్కో సంఘానికి రూ.7.5 లక్షలు రుణంగా అందజేస్తామన్నారు. అనంతరం మండల మహిళా సమాఖ్య కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కన్నెమ్మ, కోశాధికారిగా రాధ, కార్యదర్శిగా జయలక్ష్మిని ఎన్నుకున్నారు. సమావేశంలో బ్యాంకు మేనేజర్లు రాజేష్, శ్రీకాంత్ , వెలుగు సీసీలు జె.కె.రెడ్డి, భాస్కర్, రాజు, రంగనాయక్ పాల్గొన్నారు.

## వైభవంగా స్కంధుడి తెప్పోత్సవం



కార్వేటినగరంలో దేవేరులు సహా స్కంధుడి ఊరేగింపు



**కార్వేటినగరం:** ఆడికృత్తిక వార్షిక ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు కార్వేటినగరం సమీపంలో ఉన్న స్కంధపుష్కరిణిలో బుధవారం రాత్రి తెప్పోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారగిరిపై ఉన్న వళ్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పాలతో విశేషంగా అలంకరించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవ విగ్రహాల్ని ప్రత్యేక వాహనంపై అధిష్ఠింపజేసి ఊరేగించారు. రాత్రి చాకలివానిగుంట ఎస్టీకాలనీకి చెందిన గిరిజనులు స్కంధుడికి సారె సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్లను అలంకరించి స్కంధపుష్కరిణి వద్దకు వేంచేపుగా తీసుకొచ్చారు. తెప్పలపై అధిష్ఠింపజేసి ఐదుసార్లు ప్రదక్షిణ చేశాం కార్వేటినగరం సీఐ మోహన్ , ఎస్ఐ శ్రీనివాసరావు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రవియాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాయడం దారుణం

### సీఐటీయూ విమర్శ




మాట్లాడుతున్న బాలసుబ్రహ్మణ్యం

**పుత్తూరు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాయడం దారుణమని సీఐటీయూ జిల్లా కోశాధికారి బాల సుబ్రహ్మణ్యం విమర్శించారు. బుధవారం పుత్తూరులో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్లు అవుతున్నా పేదలు అభివృద్ధి చెందలేదన్నారు. కార్మిక చట్టాల వలన మేలు జరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని పెట్టుబడిదారులు, యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, డివిజన్ నాయకులు నాగరాజు, విజయ్, రాజేంద్ర, శివకుమార్ పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**కార్వేటినగరం:** మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈవోఆర్‌డీ వెంకటరత్నమ్మ చెప్పారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం సర్పంచ్ అమరావతి మాట్లాడుతూ ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణీ చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. దీంతో వార్డు సభ్యుడు రాజేంద్రరెడ్డి ముందుకొచ్చారు. పట్టణంలోని శివాలయం వీధిలోని సరఫరా చేస్తానని చెప్పారు. అలాగే ముస్లిం కాలనీలో ఈనెల 17న ఇంటికి రెండు చెత్త బుట్టల పంపిణీ చేస్తామని ఉప సర్పంచ్ నౌషాద్ చెప్పారు. కార్యక్రమంలో ఈవో నాగరత్నమ్మ, వార్డుసభ్యులు రవిరెడ్డి, నియాజ్, వేణుగోపాల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏడు గ్రామాల గంగజాతర



**నారాయణవనం:** ఏడు గ్రామాల గంగజాతర బుధవారం ఘనంగా జరిగింది. ప్రధానంగా నారాయణవనం, సముదాయం, నాగిలేరు, ఎగువ, దిగువ బొప్పరాజుపాళెం, కీళగరం పంచాయతీల్లో గంగజాతరలు ఘనంగా జరిగింది. అమ్మవార్లను విశేషంగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. మొక్కుబడిన భక్తులు అంబళ్ళ పోసి నైవేద్యం సమర్పించుకున్నారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరిస్తాం

**కురబలకోట:** ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ మునిప్రతాప్ పేర్కొన్నారు.బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమ్మ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, వీఆర్వో సుబ్బారావు పాల్గొన్నారు.



### మైనార్టీ విద్యార్థులకు
## మెరిట్ స్కాలర్‌షిప్పుల పంపిణీ



స్కాలర్‌షిప్పులు అందజేస్తున్న బషీరుల్లాఖానX , అమీర్‌హుస్సేనX లు

**వాల్మీకిపురం:** గత ఏడాది పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన మైనార్టీ విద్యార్థులకు బుధవారం ఆల్‌మదద్ ట్రస్టు ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్‌షిప్పులు పంపిణీ చేశారు. స్థానిక ఉర్దూ జడ్పీ హైస్కూల్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన రుబీన, షాహీనలకు రూ.1500 చొప్పున, ద్వితీయ స్థానంలో నిలిచిన రిజ్వాన, తహసీనX లకు రూ.1250 చొప్పున, తృతీయ స్థానంలో నిలిచిన షాహీనా, నూరుల్లాలకు రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ట్రస్టు సభ్యులు విశ్రాంత ఎంపీడీవో బషీరుల్లాఖానX , విశ్రాంత హెచX ఎం అమీర్‌హుస్సేనX లు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలను అన్ని విధాలా ఆదుకుని ప్రోత్సహించడానికే ఆల్‌మదద్ ట్రస్టు ఆవిర్భవించిందన్నారు. ఈకార్యక్రమంలో హెచX ఎం శశికళ, టీచర్లు పాల్గొన్నారు.

### అధికారుల ఆలస్యంతో
## ప్రజలకు తప్పని ఇబ్బందులు

**నిమ్మనపల్లె:** నాలుగు ప్రభుత్వ సెలవులు ప్రకటించినప్పటికీ బుధవారం ఎంపీడీవో గంగయ్య గైర్హాజరుతో పాటు సిబ్బంది ఆలస్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరుస సెలవులతో ప్రభుత్వ కార్యాలయాలు నాలుగు రోజులు పాటు సెలవు కావడంతో బుధవారం అనేక సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు అధికారులు మధ్యాహ్నం వరకు రాకపోవడంతో చేసేది లేక వెనుదిరిగారు. ఎంపీపీ సలహాదారు మల్లికార్జున ఉద్యోగుల ఆలస్యంపై ఆరా తీశారు. ఎంపీడీవో గంగయ్య బి.కొత్తకోటలో బాధ్యతలు అప్పగించేందుకు వెళ్లారని, సిబ్బంది ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదని చెప్పారు. బయోమెట్రిక్ ఉన్నప్పటికీ ఉన్నతాధికారుల సహకారంతో కిందిస్థాయి ఉద్యోగులు వేలాపాల లేకుండా కార్యాలయానికి వస్తున్నారని వైస్‌ఎంపీపీ చంద్రశేఖర్ ఆరోపించారు. సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## మసీదుల మరమ్మతుకు నిధులు



చెక్కులు అందజేస్తున్న ఎంపీడీవో రాజగోపాల్, కాలేషా

**ములకలచెరువు:** మండలంలోని ఐదుమసీదుల మరమ్మతులకు ప్రభుత్వం మంజూరు చేసిన సహాయాన్ని అందజేశారు. స్థానిక మండల ప్రజాపరిషతX కార్యాలయంలో బుధవారం మసీదుల ముతవల్లీలకు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని చౌడసముద్రం, కాలువపల్లె, కదిరినాథునికోట, బురకాయలకోట, ములకలచెరువు ఆక్సా మసీదులకు రూ.70వేలు మంజూరు చేసింది. దీంతో ఒక్కొక్క మసీదుకు రూ.15వేలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో రాజగోపాల్, మండల ప్రత్యేకాహ్వానితులు అగ్రహారం కాలేషా, ఎంఈవో వెంకటరమణ, ఎంపీటీసీ రమణారెడ్డి, నాయకులు చాంద్‌బాషా, ముతవల్లి, మాబూసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

### స్పోర్ట్స్ అథారిటీ బోర్డు మెంబర్ పురుషోత్తం

**కురబలకోట:** రాష్ట్రంలో ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు , అందులో భాగంగా 32మినీ ఇండోర్ స్టేడియాల నిర్మాణ పనులు పూర్తయినట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ బోర్డు మెంబర్ పురుషోత్తం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కురబలకోట జడ్పీహైస్కూల్‌లో మినీ స్టేడియం ఏర్పాటుకు సంబంధించి క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తం క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మినీ స్టేడియం ఏర్పాటుకు రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. అలాగే కొన్ని మినీ స్టేడియాల పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో2శాతం ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు పౌష్టికాహారం కోడిగుడ్లు, పాలు తదితర వాటిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బాల్‌బాడ్మింటనX అసోసియేషనX అధ్యక్షుడు జంగారాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కురబలకోటలో క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న స్పోర్ట్స్ అథారిటీ బోర్డు మెంబర్ పురుషోత్తం

## రోడ్డు ప్రమాదాల నివారణకు చెట్ల తొలగింపు

**తంబళ్లపల్లె:** పోలీసులంటే శిక్షించడమే కాదు రక్షించడం కూడా అని తంబళ్లపల్లె పోలీసు సిబ్బంది చాటి చెబుతున్నారు. మదనపల్లె డివిజనX లో రోడ్డుకిరువైపులా ఉన్న ముళ్ల పొదల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు నడుంబిగించారు. తంబళ్లపల్లె-ములకలచెరువు, తంబళ్లపల్లె-పెద్దమండ్యం, తంబళ్లపల్లె-రెడ్డికోట మార్గాల్లో రోడ్డుకిరువైపులా పెరిగిన ముళ్లచెట్లను తమ సొంత ఖర్చులతో తొలగించి రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రమణ, గిరీష్, రవినాయక్, అంబరీష్, శ్రీనివాసులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



తంబళ్లపల్లె-పెద్దమండ్యం రహదారిలో ముళ్లచెట్లను తొలగిస్తున్న పోలీసు సిబ్బంది

## సీసీ రోడ్డు వేయాలని వినతి

**వాల్మీకిపురం:** గండబోయనపల్లె గ్రామంలో సీసీ రోడ్డు వేయించాలని స్థానికులు ఎంపీపీ అరుణమ్మ, జడ్పీటీసీ శ్రీవల్లిలకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. గతంలో వేసిన రోడ్డు పాడైపోయి నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని ఎంపీపీ, జడ్పీటీసీల దృష్టికి తెచ్చారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రోడ్డు వేయించేందుకు కృషి చేస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు.



ఎంపీపీకి వినతి పత్రం ఇస్తున్న ప్రజలు

### వ్యవసాయ బోర్ల
## తవ్వకాలపై నిషేదం

**పెద్దమండ్యం:** మండలంలో వ్యవసాయ బోర్లు తవ్వకాలు తాత్కాలికంగా నిషేదించామని తహసీల్దార్ మహేశ్వరిబాయి పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీటి ఎద్దడి నెలకొంటోందన్నారు. దీంతో వ్యవసాయ బోర్లు తవ్వకాలు చేయరాదన్నారు. వీఆర్వోలు బోర్లు తవ్వకాలు జరగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విద్యాసాగర్, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**కురబలకోట:** మండలంలోని మట్లివారిపల్లె పంచాయతీలోని నాలుగు పాఠశాలలకు చెందిన వంద మంది విద్యార్థులకు సర్పంచX రుద్ర సరస్వతి, టీడీపీ నాయకులు రుద్ర బాలకృష్ణలు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. సుమారు రూ.15వేలు విలువ చేసే ప్లేట్లు, ప్యాడ్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తమవంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. అలాగే ప్రతి ఏడాది విద్యార్థులకు విద్యా సామగ్రిని ఇవ్వనున్నట్లు తెలిపారు.



విద్యాసామగ్రిని అందజేస్తున్న టీడీపీ నాయకుడు రుద్ర బాలకృష్ణ

## 21న కార్పొరేషనX రుణాలకు ఇంటర్వ్యూలు

**పెద్దతిప్పసముద్రం:** ఈనెల 21న కార్పొరేషనX రుణాలకు మండల పరిషతX కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సి.వేణయ్య తెలిపారు. ఉదయం 10గంటలకు కొత్తకోట ఇండియనX బ్యాంకు పరిధిలోని గ్రామాలకు, మధ్యాహ్నం 2గంటలకు కందుకూరు సప్తగిరి గ్రామీణ పరిధిలోని గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అదే విధంగా పీటీఎం ఎస్‌బీఐ పరిధిలోని గ్రామాల అభ్యర్థులు 23న ఉదయం 11గంటలకు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## రేపు నవగ్రహ నిర్మాణ మండపానికి శంకుస్థాపన

**మదనపల్లెటౌన్:** మదనపల్లె పట్టణం యోగభోగేశ్వరస్వామి ఆలయంలో నవగ్రహ మండపానికి ఈనెల 8 ఉదయం 8 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పాఠశాలలకు బోధన సామగ్రి పంపిణీ

**బి.కొత్తకోట:** మండల వనరుల కేంద్రంలో ఇషా ఫౌండేషనX ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని 37 పాఠశాలలకు బోధన, అభ్యసన సామగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంఈవో రెడ్డిశేఖర్ మాట్లాడుతూ పాఠశాలల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇషా కోఆర్డినేటర్ తైరాబాను, హెచX మాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ములకలచెరువులో...



పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో వెంకటరమణ

ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులకు బోధనా సామగ్రిని పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం పుస్తకాలను పాఠశాలల హెచX మాస్టర్లకు ఎంఈవో వెంకటరమణ అందజేశారు. ఇషా ఫౌండేషనX ఆధ్వర్యంలో 32 పాఠశాలలకు పుస్తకాల పంపిణీ జరిగింది. చదువులో వెనుకబడిన విద్యార్థులకు సులభంగా చదువుకునేలా ఈ పుస్తకాలను తయారు చేశారు. హెచX ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటావూరులో రెవెన్యూ గ్రామసభ

బి.కొత్తకోట: మండలంలోని కోటావూరు పంచాయతీలో గురువారం రెవెన్యూ శాఖ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఇనX ఛార్జి తహసీల్దార్ హనుమంతు పేర్కొన్నారు. అమరనారాయణస్వామి దేవాలయంలో గ్రామసభ జరుగుతుందన్నారు. ప్రజలు భూసమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
శ్రీకాళహస్తి జోన్
4
ఏర్పేడు • బుచ్చినాయుడుకండ్రిగ • వరదయ్యపాళెం • కేవీబీపురం • తొట్టంబేడు
గురువారం 17 ఆగస్టు 2017

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**బుచ్చినాయుడుకండ్రిగ:** స్థానిక చెక్‌పోస్టు దగ్గర శ్రీవినాయక క్లినిక్ వారు బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 260 మంది రోగులకు వైద్యులు వాసు, శ్రీనివాసులు, కుమారి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకుడు డాక్టర్ వాసు మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు







చిత్తడిగామారిన తహనగర్ ప్రధాన రోడ్డు - రొచ్చురొచ్చుగా ఉన్న గ్రామంలోని ఉత్తరపు, తూర్పు వీధులు

# ఈ వీధుల్లో నడిచేదెలా!

**బుచ్చినాయుడుకండ్రిగ:** మండలంలోని తహనగర్ గ్రామంలో చిన్నపాటి వానకు కూడా వీధులు బురదమయమై కనీసం నడవలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి సంబంధించిన వీధులకు ఇప్పటి వరకూ కనీసం మట్టితోనైనా మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవు. వీధులు గుంతలమయమై చిన్నపాటి వర్షానికి కూడా చెరువుల్లా మారుతున్నాయి. దీంతో స్త్రీలు, వృద్ధులు, పిల్లలు ఆ మార్గాల్లో నడవలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వచ్చే రోడ్డు పరిస్థితి కూడా మరీ అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు పూర్తిగా బురదమయమై వాహనాలు కూడా ప్రయాణించలేక ప్రమాదాల బారిన పడుతున్నాయన్నారు. కనీసం మట్టితోనైనా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేసినా పంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.అధికారులు స్పందించి వీధులు,ప్రధాన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోండి



వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

**బుచ్చినాయుడు కండ్రిగ :** మండలంలోని కుక్కంబాకం గ్రామ రెవెన్యూలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గ్రామ దళితులు తహసీల్దార్ జయచంద్రకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్, సుబ్రహ్మణ్యం, రమణయ్య, సతీష్ మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెం.204లో 15 ఎకరాల పశువులు మేత భూమిని స్థానికేతురులు ఆక్రమించి, సాగు చేస్తున్నారన్నారు. ఈ భూములకు వారు దొంగ పట్టాలు సృష్టించి గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకుని, దళితులకు పంచాలని కోరారు. లేందంటే తామే ఆ భూములు ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ స్పందిస్తూ ఈ భూముల విషయమై కలెక్టర్‌కు నివేదికలు పంపినట్లు చెప్పారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న బాలాజీ నాయుడు తదితరులు

**ఏర్పేడు:** మండలంలోని వికృతమాల పంచాయతీ గుడిగుంట ఎస్టీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. కాలనీ రోడ్డు మరమ్మతులకు గురికావడంతో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లానX నిధులతో పనులు చేపట్టినట్టు సర్పంచX హేమాక్షి మునిరాజా తెలిపారు. ఈ క్రమంలో వికృతమాల నుంచి గుడిగుంట ఎస్టీ కాలనీకి 400 మీటర్లు మేర సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య, పంచాయతీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవరచుకోవాలి





బోనుపల్లె, తలారివెట్టులో నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

**తొట్టంబేడు:** విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అలవరచుకోవాలని పిళ్లారి ఫౌండేషX అధినేత దుర్గాప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని బోనుపల్లె ఉన్నత పాఠశాలలో బుధవారం ఫౌండేషX ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ఉపాధ్యాయులు లావణ్య, చిరంజీవి, మస్తాX , దావూద్, తదితరులు పాల్గొన్నారు.

**బుచ్చినాయుడుకండ్రిగ:** మండలంలోని తలారివెట్టు దళితవాడ, ఎన్టీఆర్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు శ్రీకాళహస్తికి చెందిన విశ్రాంత బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, పెద్దబాలశిక్ష, దేశనాయకుల చిత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగమేళాలో 90మంది ఎంపిక



మేళాకు హాజరైన యువతులు, సంస్థ సభ్యులు

**శ్రీకాళహస్తి:** పట్టణంలోని ప్రసన్న వరద రాజస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీవారి ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో బుధవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 90 మంది యువతులు శ్రీసిటీ మొబైల్ కంపెనీకి ఎంపికయ్యారు. మేళాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసీపీ అధికార ప్రతినిధి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీసిటీ ఏర్పాటు వలన ఎంతోమంది స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. వీటిని నిరుద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఎంటర్‌ప్రైజెస్ సూపర్‌వైజర్లు రోజా, సరిత, శకుంతల, బాలు, తదితరులు పాల్గొన్నారు.

### డ్వాక్రా మహిళలకు మామిడి మొక్కల పంపిణీ

**కేవీబీపురం:** మండలంలోని సూరమాల పంచాయతీ పరిధిలోని అనంత పద్మనాభపురం గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలకు స్థానిక వెలుగు కార్యాలయం తరపున ఏపీఎం సీతా రామయ్య బుధవారం మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 4 వేల మొక్కలను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికి సుమారు 550 మొక్కలు పంపిణీ చేశామన్నారు. వీటి పెంపకానికి డ్వాక్రా మహిళలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు లక్ష్మయ్య, సుబ్రహ్మణ్యం, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగభద్రత కోసం తపాలా సిబ్బంది దీక్షలు




దీక్షలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

**శ్రీకాళహస్తి:** అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్ యూనియX పిలుపు మేరకు తపాలా శాఖ సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శ్రీకాళహస్తిలో బుధవారం సమ్మె చేపట్టారు. పట్టణంలోని వీఎంసీ కూడలిలోని తపాలా కార్యాలయం వద్ద దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనియX నాయకులు మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల కష్టాలపై కమలేష్‌చంద్ర కమిటీ నివేదికలు ఇచ్చి పది నెలలు అవుతున్నా కేంద్రప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా తాము సమ్మె చేపట్టినట్లు చెప్పారు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, పింఛను సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మునికృష్ణయ్య, జయరామయ్య,చిరంజీవులు, వాసుదేవ, సంజీవరెడ్డి, పాండురంగయ్య, మణి, చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మదీనా మసీదు కార్యవర్గం ఎన్నిక

**మదనపల్లె రూరల్:** మదనపల్లె పట్టణంలోని ఎస్టేట్ వద్ద వున్న మదీనా మసీదు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు నూతన కార్యవర్గం ప్రధానకార్యదర్శి సయ్యద్‌మీర్ ఒక ప్రకటనలో తెలిపారు. మదీనా మసీదు, మదరసా మహ్మదీయకు గతంలో మదీనా మసీదు యూత్ అసోసియేషన్ కార్యవర్గం గడువు ముగిసినందున కొత్త కార్యవర్గం ఎంపిక చేసుకున్నామన్నారు. 21 మంది కార్యవర్గ సభ్యులున్న దీనిలో మసీదు అధ్యక్షుడుగా లాల్‌ఖాన్ (రిటైర్డ్ హెచ్ ఎం), ఉపాధ్యక్షుడుగా ఎం.డి. మగ్బూల్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్‌మీర్, ముతవల్లిగా షేక్‌మునాఫ్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్‌సాహెబ్, కోశాధికారిగా ప్యారూజాన్ లను ఎంపిక చేశామన్నారు.

# రూ.1.35 కోట్లతో మార్కెట్‌యార్డులో అభివృద్ధి పనులు

## మార్కెటింగ్‌శాఖ ఈఈ విశ్వనాథరెడ్డి



అభివృద్ధి పనులపై సిబ్బందితో చర్చిస్తున్న ఈఈ విశ్వనాథరెడ్డి

**మదనపల్లె అర్బన్:** మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో రూ.1.35కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)విశ్వనాథరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక మార్కెట్‌యార్డును తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులు, మండీ నిర్వాహకులు, వ్యాపారులు, కూలీలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు రూ.1.35 కోట్ల అభివృద్ధి పనులు మంజూరయ్యాయన్నారు. ఈ పనులకు టెండర్లు ఆహ్వానించి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. రూ.25లక్షలతో రైతు విశ్రాంతి భవనం, రూ.10లక్షలతో క్యాంటీన్ ఎక్స్‌టెన్షన్ పనులు, రూ.10లక్షలతో డ్రైనేజీ పనులు, రూ.25లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు, నీటి శుద్ధి ప్లాంటు, పైపులైను ఏర్పాటు, రూ.40లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం, రూ.20లక్షలతో గాలివాల్ షీట్లు ఏర్పాటు, రూ.5లక్షలతో హైమాక్స్ లైట్లు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. త్వరలో చేపట్టబోయే పనులకు స్థలాలను కేటాయించారు. ఆయన వెంట డీఈ హరినాథరెడ్డి, ఏఈ రామువరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు, కార్యదర్శి సుబ్బరామరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో కోత విధించడం న్యాయం

## ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి



మహిళా సమాఖ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె రూరల్:** పేదప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాల్లో కోత విధించడం అన్యాయమని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైతుబజార్‌లో బుధవారం రామ్‌రహీం మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ప్రతి నెలా అందిస్తున్న కిరోసిన్ లో కోత విధించిన ప్రభుత్వం ఇప్పుడు స్వచ్ఛంద బియ్యం విరమణ పథకం కింద బియ్యం పంపిణీలోనూ కోత విధించేందుకు సిద్ధంగా వున్నారన్నారు. మహిళా గ్రూపులకు రుణమాఫీని అందించకుండా సీఎం మహిళలను మభ్యపెట్టి మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత నిరుద్యోగ భృతి ఇస్తామని చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సైమున్నీసా, ఆర్‌పీ భారతి, వైసీపీ నాయకులు షరీఫ్, షఫి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల గుర్తింపు వివరాలందజేయాలి

**మదనపల్లె రూరల్:** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు, బడిబయట పిల్లల వివరాలు, బడిమానేసిన వారి జాబితా నివేదికలను రెండు రోజుల్లో ఇవ్వాలని ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో బుధవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

యూనివర్శిటీ నిబంధనలను అతిక్రమించిన ప్రైవేటు డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉత్తన్న డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్‌ఎఫ్ కార్యాలయంలో బుధవారం మదనపల్లె డివిజన్ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు శ్రీనాథ్, ప్రభాకర్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 500మంది విద్యార్థులకు
# ఉచిత బస్‌పాస్‌లు



గ్రామీణ విద్యార్థులకు బస్‌పాస్‌లు అందిస్తున్న వెంకటరెడ్డి

**మదనపల్లె రూరల్:** మదనపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన 500మంది విద్యార్థులకు సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ జడ్పీహైస్కూల్లో 2వేల మందికి పైగా విద్యార్థులున్నారని, వీరిలో అధికంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు వస్తున్నారన్నారు. వీరిలో 500 మంది విద్యార్థులకు రూ.25వేల విలువ చేసే బస్ పాస్‌లను తమ కళాశాల తరపున ఉచితంగా అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు సేవచేయడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. జడ్పీ హెచ్ ఎం తిరుమలమ్మ మాట్లాడుతూ తమ పాఠశాలలో 250 మొక్కలు నాటామని, వీటికి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో నీటి సరఫరా చేసేందుకు పెట్రోల్‌బంక్ యజమాని జంగాల రాజేష్ సహకరించారని, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌతు లచ్చన్న జయంతి



గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఈడిగ గౌడ సంఘం నాయకులు

**మదనపల్లెటౌన్:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న జయంతిని ఈడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు కొండేటి ప్రసాద్ మాట్లాడుతూ మెట్రిక్యులేషన్ చదువుతున్న సమయంలోనే గాంధీజీ ఇచ్చిన పిలుపుతో విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న మహనీయులు లచ్చన్న అని కొనియాడారు. బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారు చేసి అలా వచ్చిన డబ్బుతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల్‌రెడ్డి మంత్రి వర్గంలో పనిచేసి మద్యపాన నిషేదానికి ఎంతో కృషి చేశారని, ఈ విషయంలో ప్రకాషం పంతులతో విభేదించి ఆయన ప్రభుత్వ పతనానికి కారణమైన వ్యక్తిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రమణ, క్రిష్ణమూర్తి, నాగరాజు, శివప్రసాద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కాపు నాయకులు



మాట్లాడుతున్న కాపుసమాఖ్య నాయకులు హచ్ కుమార్

**మదనపల్లెటౌన్:** కాపులను బీసీల్లో చేర్చడంపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ కాపులకు అన్ని విధాల న్యాయం చేస్తానని మరోసారి స్పష్టం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కాపుసమాఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు హచ్ కుమార్ మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చడంలో ఉద్యమాలు, ఆందోళనలు జరుగుతున్న సమయంలో సీఎం చంద్రబాబునాయుడు స్పందించి కాపు నేతలతో సమావేశం నిర్వహించి బీసీల్లో చేర్చడంపై ఉన్న అనుమానాలను తొలగిస్తూ ఖచ్చితంగా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తానని స్పష్టం చేయడం సంతోషంగా ఉందన్నారు. మంజునాథ కమిషన్ నివేదిక ఇవ్వడం ఆలస్యమవుతుండటమే కాపులను బీసీల్లో చేర్చే ప్రక్రియ ఆలస్యానికి కారణమన్నారు. ఇందు కోసం గాంధేయ మార్గంలో పోరాటం సాగించి సాధించుకోవాలే తప్ప హింసాత్మక పద్ధతులు అవలబించడం మంచిదికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ కుమార్, జంగాల శివరామ్, శ్రీనివాసులు, చంద్ర, పూల మురళి, జానర్ధన్, రుక్మాంగద తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు లైసెన్స్‌లు తప్పనిసరి

## ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసులు

**మదనపల్లె అర్బన్:** పట్టణ, రూరల్ పరిధిలో ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్‌లు ఉండాలంటూ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక కదిరిరోడ్డులోని మసీదు కాంప్లెక్స్ వద్ద ట్రాక్టర్ల డ్రైవర్లకు రోడ్డుప్రమాదాలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ చాలా మంది లైసెన్స్‌లేని యువకులు ట్రాక్టర్లు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. లైసెన్స్ లేకుండా ఒకటిరెండు సార్లు పట్టుబడితే జరిమానా.. మూడోసారి పట్టుబడితే డ్రైవర్‌పై కేసునమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామన్నారు. ఇందులోభాగంగా 'లైసెన్స్‌లు తీసుకుంటాం- ప్రమాదాల నివారణకు కృషి చేస్తాం' అంటూ ట్రాక్టర్ డ్రైవర్లచేత సీఐ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## సినిమాగైడ్
### మదనపల్లె


| | | |
|---|---|---|
| ఏఎస్ఆర్ | : | లై |
| ఎంఎస్ఆర్ | : | జయ జానకి నాయక |
| సిద్ధార్థ | : | నక్షత్రం |
| మినీసిద్ధార్థ | : | నేనే రాజు నేనే మంత్రి |
| శ్రీకృష్ణ | : | నిన్ను కోరి |
| సాయిచిత్ర | : | నేనే రాజు నేనే మంత్రి |
| రవి | : | జయ జానకి నాయక |
| సునిల్ | : | ఫిదా |

# నిరవధిక సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు



నిరవధిక సమ్మెలో పాల్గొన్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు

**మదనపల్లెటౌన్:** న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ ఆల్ ఇండియాగ్రామీణ డాక్ సేవక్ (తపాలా) ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ప్రధాన తపాలా కార్యాలయం ముందు బుధవారం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జీడీఎస్ యూనియన్ మదనపల్లె డివిజన్ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సూచించిన విధంగా సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, క్రిష్టప్ప, నక్కా రమణ, అమరనాథ్, ఎస్.వి.రమణ, నాగభూషణం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.





### శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శన వేళలు

**ఉదయం:** 4.45 గంటలకు గోపూజ, 5.00కు సుప్రభాత సేవ, 6.00, 7.00, 10.30 గంటలకు అభిషేకాలు **సాయంత్రం:** 5.00 గంటలకు నాలుగవ కాలాభిషేకం **ఉదయం:**6నుంచిరాత్రి 8:30 గంటలవరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు **సాయంత్రం:** 6.30 గంటలకు దీపారాధన **రాత్రి:** 9.30 గంటలకు ఏకాంత సేవ

# వ్యర్థాల నిలయంగా ఆస్పత్రి మార్గం

## పట్టించుకోని అధికారులు ● స్థానికులకు తప్పని అవస్థలు

**శ్రీకాళహస్తి అర్బన్:** శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి రోడ్డు వ్యర్థాల నిలయంగా మారి రోడ్డు కుంచించుకు పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణ వ్యాప్తంగా ఎక్కడ వ్యర్థాలు వెలువడినా ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా వాటిని ఈ రోడ్డుపై తెచ్చి వేస్తున్నారు. దీంతో ఈ మార్గంలో పారిశుధ్యం లోపించి అధ్వానంగా మారింది. దీంతోపాటు రోడ్డు కూడా రోజురోజుకు కుంచించుకు పోతోంది. ఈ మార్గంలో రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఒక ప్రైవేటు జూనియర్ కళాశాల, పాఠశాల, ప్రభుత్వాసుపత్రి, సమీకృత బాలుర వసతి గృహం, దక్షిణ కైలాస్‌నగర్, చెంచులక్ష్మికాలనీ తదితర ప్రాంతాలు ఉన్నాయి.నిత్యం ఇటువైపుగా వెళ్ళే ప్రజలు అక్కడి వ్యర్థాలతో అవస్థలకు గురౌతున్నారు. దుర్వాసనను భరించలేక పోతున్నారు. వ్యర్థాలను వేస్తున్నవారిని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నా వారు రోడ్డుపైనే వేసి వెళ్ళిపోతున్నారని తెలిపారు. ఈ విషయమై అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలని పట్టణవాసులు కోరుతున్నారు.



వ్యర్థాలతో కుంచించుకుపోయిన ఆస్పత్రి రోడ్డు

# ముక్కంటి సేవలో దివ్యదర్శనం భక్తులు





ముక్కంటి ఆలయంలో దివ్యదర్శనం భక్తులు, ఎల్ఐసీ అధికారులు

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరుడిని బుధవారం ప్రకాశంజిల్లా పుల్లల చెరువు మండలానికి చెందిన దివ్యదర్శనం భక్తులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకటముని, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, శ్రీకాళహస్తీశ్వరుడిని జీవిత బీమా సంస్థ నెల్లూరు డివిజన్ సీనియర్ మేనేజర్ సుందరరాజన్ , మార్కెటింగ్ అధికారులు మునికృష్ణయ్య, శ్రీకాంత్ , రాంకుమార్ దర్శించుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు పీఎం చంద్ర స్వాగతంపలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చి, జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు.

## పట్టణంలోని ఇళ్ళకు డిజిటల్ డోర్ నెంబర్లు

**శ్రీకాళహస్తి:** పురపాలక సంఘ పరిధిలో ఉన్న ఇళ్లకు డిజిటల్ డోర్ నెంబర్లు ఇస్తున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ రవీంద్రరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం జీఐఎస్ సర్వే చేస్తున్నట్లు తెలిపారు.ఈ సర్వేద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. సర్వేలో భాగంగా ఇంటి నెంబర్లు మార్పు చేసి, డిజిటల్ నెంబర్లు ఇస్తామన్నారు. ఇందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సర్వే కోసం వచ్చే సిబ్బందికి ఇళ్ల యజమానులు సహకరించాలని రవీంద్రరెడ్డి విజ్ఞప్తి చేశారు.

### సినిమా గైడ్

**శ్రీకాళహస్తి**

| | | |
|---|---|---|
| సాయిరాం | : | లై |
| బలరాం | : | గౌతమ్‌నందా |
| శ్రీనివాస | : | ఫిదా |
| విజయలక్ష్మి | : | నేనే రాజు నేనే మంత్రి |
| ఆర్.ఆర్ | : | ధర్టీగేమ్ |
| రామచంద్ర | : | జయ జానకీ నాయక |

# ఈంద్రపల్లెలో కానరాని పారిశుధ్యం





బురదమయంగా ఉన్న ఈంద్రపల్లె వీధులు

**శ్రీకాళహస్తి రూరల్:** మండలంలోని వాగివేడు పంచాయతీ ఈంద్రపల్లె గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారడంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు వీధుల్లో నిల్వ చేరి దుర్వాసన వెలువడుతోంది. మురుగునీరు ఎక్కువ కాలం నిల్వ చేరడం వలన దోమల పెరిగిపోయి రోగాల బారిన పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. వీధి పొడవునా మురుగునీరు నిల్వచేరుతుండడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులు ఆ బురదలోనే వెళుతూ అవస్థలు పడుతున్నారు. కాగా, గ్రామంలోని చేతిబోరు పాడైపోయి నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో తాగునీటికి కూడా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య మెరుగుకు, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# దివ్యాంగురాలికి 'హెల్పింగ్ హ్యాండ్స్' చేయూత



నిత్యావసర సరుకులు అందిస్తున్న దీప

**శ్రీకాళహస్తి:**కాకినాడలో కష్టాల్లోవున్న ఓ దివ్యాంగురాలికి శ్రీకాళహస్తికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ బుధవారం నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేసి చేయూత నందించింది. సంస్థ నిర్వాహకుడు మునీర్‌బాషా తెలిపిన వివరాలు మేరకు... కాకినాడకు చెందిన దివ్యాంగురాలు చుక్కల నూకరత్నం హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు తెలుసుకుని తన కష్టాలను వారికి వివరించింది. తనను ఆదుకోవాలని ఓ లేఖ ద్వారా కోరింది. స్పందించిన మునీర్‌బాషా, సంస్థ సభ్యులు కాకినాడకు వెళ్లి నూకరత్నంకు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యురాలు దీప, తదితరులు పాల్గొన్నారు.

# రేపు రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

**శ్రీకాళహస్తి రూరల్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18న మండల కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి ఎస్‌బీఐ-ఏడీబీశాఖ పేరుతో దరఖాస్తు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఇంటర్వ్యూలకు రావాలన్నారు. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉన్నందున శుక్రవారం వేడాం, రాచగున్నేరి, ఉడమలపాడు, టీఎంవీ కండ్రిగ, చెర్లోపల్లె,ఎర్రగుడిపాడు, గుంటకింద పల్లె, ఊరందూరు, మద్దిలేడు, బ్రాహ్మణపల్లె, నారాయణపురం, అరవకొత్తూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులకు మాత్రమే ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. మిగిలిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. అభ్యర్థులు వారి సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డులు తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు.

# నడిరోడ్డుపై ఉన్న గుంట కనిపించదా!



మీ-సేవ కేంద్రం వద్ద దెబ్బతిన్న కల్వర్టు

**శ్రీకాళహస్తి:** పట్టణంలోని కూరగాయల మార్కెట్ పక్కనే ఉన్న మీసేవ కేంద్రం వద్ద కల్వర్టు దెబ్బతిని దుస్థితికి చేరింది. మార్కెట్‌కు, మీ-సేవ కేంద్రానికి నిత్యం వందలాది మంది వస్తుంటారు. దీంతో ఈ మార్గం ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. కూరగాయల మార్కెట్‌కు, మీ-సేవ కేంద్రానికి ఈ కల్వర్టు దాటుకునే వెళ్ళాల్సి ఉంటుంది. అయితే సుమారు ఐదు నెలలుగా ఈ కల్వర్టు దుస్థితికి చేరి నడి రోడ్డులో గుంత ఏర్పడింది. దీంతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహన చోదకులు తరచూ ఈ కల్వర్టు గుంతలో పడి గాయాలపాలవుతున్నారు. పురపాలకశాఖ అధికారులు ఈ రోడ్డునే వెళుతున్నా దీనిని ఏమాత్రం పట్టించుకోక పోవడం బాధాకరమని పట్టణవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే అధికారులు స్పందించి ఈ కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ముక్కంటి ఆర్జిత సేవల సమాచారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఆర్జిత సేవలు, వాటి ధరలు ఇలా ఉన్నాయి... సుప్రభాత సేవ: రూ.50, గోమాత పూజ: రూ.50, అర్చన: రూ.25, సహస్రనామార్చన: రూ.200, త్రిశతి అర్చన: రూ.125, సోమవారం ప్రదోషకాల సయంలో స్వామి అమ్మవార్లకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం: రూ.1,500 (ప్రతి సోమవారం, మాసశివరాత్రి, అమావాస్య, ఆరుద్ర నక్షత్రం రోజుల్లో), రోజువారి ఆర్జిత అభిషేక సేవల్లో రుద్రాభిషేకం (ఇద్దరు భక్తులకు అనుమతి): రూ.వెయ్యి, నిత్యదిట్ట అభిషేకం: రూ.100, శనీశ్వరాభిషేకం: రూ.150, అఖండ దీపారాధన: రూ.200, ప్రత్యేక ప్రవేశం: రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం: రూ.200, నిత్యోత్సవం: రూ.58, నిత్య కల్యాణోత్సవం: రూ.501, రుద్రహోమం: రూ.1,116, చండీహోమం: రూ.1,116, అష్టోత్తర స్వర్ణకమల పుష్పార్చన (శుక్రవారం మాత్రమే): రూ. 1,000, ప్రత్యేక ఆశీర్వచనం: రూ.500, సాధారణ సర్పదోష పూజలు: రూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ పూజలు: రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ పూజలు: రూ.1,500, (అద్దాల మండపం పక్కన), ప్రత్యేక ఆశీర్వచన, సర్పదోష నివారణ పూజలు: రూ.2,500 (చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద), వీవీఐపీ టికెట్టు రూ.5 వేలు (సహస్రలింగేశ్వరుడి సమీపంలో) ఏకాంత సేవ: రూ.200, వాహన పూజలు (పెద్దవి): రూ.25, (చిన్నవి): రూ.20, ఏకాంతసేవ: రూ.100.

- ఆంధ్రజ్యోతి, శ్రీకాళహస్తి.

## వాగ్గేయ రత్న పురస్కారానికి ఉషారాణి ఎంపిక



**పీలేరు:** ఎర్రావారిపాళెం మండలం కోటకాడపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు, గాయని దనాశి ఉషారాణి వాగ్గేయరత్న పురస్కారానికి ఎంపికైనట్లు చిత్తూరులోని వరసిద్ధి కళాక్షేత్రం నిర్వాహకుడు మొగిలయ్యశెట్టి బుధవారం తెలిపారు. ఉషారాణి సాహిత్య సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ నెల 20న చిత్తూరులోని జడ్పీ సమావేశ భవనంలో జరిగే తమ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.

## ఆధునిక బోధనతో ఉత్తమ ఫలితాలు



బోధనా సామాగ్రిని పంపిణీ చేస్తున్న విద్యాశాఖాధికారులు

**పీలేరు/కల్లూరు:** ఆధునిక బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎస్ఎస్ఏ కో-ఆర్డినేటర్లు మస్తాన్ సాహెబ్, బాబా అన్నారు. బుధవారం పీలేరు ఎమ్మార్సీ కార్యాలయంలో ఇషా బోధనా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇషా బోధనతో సులభరీతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహన కలుగుతుందని, ఈ బోధన విద్యారంగానికి ఎంతో సహకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ మురళీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు. • పులిచెర్ల ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో సిద్ధరామయ్య ఇషా బోధనా పాఠశాలలకు పుస్తకాలను హెచ్ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యాబోధనలో ఇషా వినూత్న మార్పులు తీసుకుని వచ్చి విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు సహకరిస్తుందన్నారు. సమావేశంలో సీఆర్పీలు వేణుగోపాల్, మునీర్‌అహ్మద్, మునీశ్వర, అఫ్రోజ్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ గోవర్ధన్, సీవో ఇంతియాజ్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## వెలుగుతో మహిళల ఆర్థికాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న డీజీఎం మధు

**భాకరాపేట:** వెలుగు ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని డీజీఎం మధు అన్నారు. బుధవారం చిన్నగొట్టిగల్లులోని స్త్రీశక్తి భవనంలో మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి దశలో పయనిస్తున్నాయని అన్నారు. సంఘ సభ్యులందరికీ పాన్‌కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. నోట్ల మార్పిడి, జీఎస్టీ అమలుతో ప్రభుత్వం పాన్‌కార్డులు తప్పనిసరి చేసిందని, మహిళలు తీసుకున్న రుణాలు సుస్థిర ఆదాయం చేకూర్చే విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం రాధమ్మ, సీసీలు ధనుంజయ, మధుసూదన్‌రెడ్డి, చెంగల్రాయులు, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న అమృతతేజ

**కలికిరి:** ఎన్ఎస్‌యూఐ కలికిరి మండల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రూపేష్, ఉపాధ్యక్షుడిగా పాలేటి, ప్రధాన కార్యదర్శులుగా అఫ్రీద్, లోకేష్, కార్యదర్శులుగా దాము, కేశవరామ్, మహమ్మదాలీ, సాయితేజలను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు అమృతతేజ తెలిపారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అఫ్రీద్ పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలోనే గ్రామీణాభివృద్ధి

**పీలేరు:** టీడీపీ ప్రభుత్వ పాలనలో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాలకు అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని, పరిశుద్ధ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పంచాయతీల్లో డంపింగ్‌యార్డుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని అన్నారు. వర్షపునీటిని ఒడిసి పట్టే విధంగా పంటసంజీవిని, నీరు-ప్రగతి పనులను పెద్ద ఎత్తున చేపట్టడం ద్వారా సాగునీటి వనరుల అభివృద్ధికి అవకాశం ఏర్పడిందన్నారు. త్వరలో పంచాయతీ పరిధిల్లోని గ్రామాల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నికలో మైనారిటీలు టీడీపీ వైపు మొగ్గుచూపుతున్నారని, వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా మైనారిటీలు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికలో టీడీపీ భారీ ఆధిక్యతతో విజయ ఢంకా మోగించడం ఖాయమని అన్నారు. సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త కోటపల్లె బాబురెడ్డి, ప్రచార కార్యదర్శి చింతగింజల శ్రీరాం, మండల అధ్యక్షుడు కేశవర్ధన్, నాయకులు లద్దూజాఫర్, సుబ్రహ్మణ్యం, షౌకత్, రమాదేవి, ఆంజి, మసూద్, స్పోర్ట్ మల్లి, జాండ్ల సర్పంచు శ్రీనివాసులు, చంద్రయ్య, డీలర్ ఆంజి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇక్బాల్‌అహ్మద్‌ఖాన్

## కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయండి

**పీలేరు/రొంపిచెర్ల/కల్లూరు:** ఏఐజీడీఎస్‌యూ సూచించిన మేరకు కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పీలేరు బ్రాంచీ అధ్యక్ష, కార్యదర్శులు రామిరెడ్డి, ఖాదర్‌బాషా, కోశాధికారి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలుపు మేరకు పీలేరు తపాలా సబ్ డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జీడీఎస్ అమలులో వివక్ష తగదని, అందరికీ 8గంటల పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు. • రొంపిచెర్ల సబ్‌పోస్టాఫీసు వద్ద పోస్టల్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటరత్నం, సహదేవ నాయుడు, వెంకటరమణారెడ్డి, లక్ష్మీపతి నాయుడు, ఇస్మాల్‌సాహెబ్, ప్రభాకర్‌రెడ్డి, మదన్మోహన నాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. • పులిచెర్ల మండలం కల్లూరు తపాలా కార్యాలయం వద్ద పోస్టల్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. రాధాకృష్ణ అయ్యర్, రవిచంద్రబాబు, సుదర్శన్‌రావు, గోపి, వెంకటస్వామి, నవాజ్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



పీలేరులో సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

**పీలేరు/భాకరాపేట:** డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పీలేరు అర్బన్, రూరల్ సీఐలు నాగరాజు, మహేశ్వర్ అన్నారు. బుధవారం పీలేరు, భాకరాపేటలో ఆటో, ట్రాక్టర్లు, కారుల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు అధికారులు మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా లైసెన్సులు, వాహనాల రికార్డులు కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి, ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వేగానికి సంబంధించిన నిబంధనలు పాటించాలన్నారు. ఆటోలలో నిబంధనలు అతిక్రమించి ప్రయాణికులను తీసుకెళ్లరాదన్నారు. ఈ సందర్భం గా రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారిస్తామని డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది, కార్మిక యూనియన్ల నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న అర్బన్ సీఐ నాగరాజు, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, డ్రైవర్లు

## ప్రతిభా అవార్డు గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకోండి



విద్యార్థులకు నగదు పంపిణీ చేస్తున్న హెచ్ఎం రమణ తదితరులు

**కలకడ:** ప్రతిభా అవార్డుగ్రహీతలను స్ఫూర్తిగా తీసుకోవాలని కలకడ, పాపిరెడ్డిగారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు రమణ, శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో బొజ్జ గుంటపల్లెకు చెందిన ఎన్ఆర్ఐ నారా ఉమాపతి నాయుడు గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రూ.10 వేలు, బాటవారిపల్లెకు చెందిన రెడ్డెప్ప సతీమణి పద్మావతమ్మ రూ.3,500 నగదును హెచ్ఎంకు అందజేయగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన కిరణ్ కుమార్, ఆఫ్రీన్‌తాజ్, నసీమాకు పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థి రామకృష్ణారెడ్డి పాఠశాల వేదిక అలంకరణ సామగ్రి కొనుగోలుకు రూ.10వేలు అందజేశారు. సింగనొద్దుపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లూరి రాజారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు పాపిరెడ్డిగారిపల్లె హైస్కూల్లో గత ఏడాది పదిలో మొదటి స్థానం సాధించిన భవ్యకు రూ.3వేలు, సాయి శ్రీలేఖకు రూ.2వేలు నగదును రాజారెడ్డి సోదరుడు నాగిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ మల్లికార్జున నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భావితరాలకు మొక్కలే ఆధారం



రామారావుపల్లెలో మొక్కలు నాటుతున్న సర్పంచు వెంకట్రమణారెడ్డి తదితరులు

**కేవీపల్లె:** భావితరాల వారికి మొక్కలే ఆధారమని గ్యారంపల్లె సర్పంచు వెంకట్రమణారెడ్డి అన్నారు. బుధవారం వెలుగు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా హైవేరోడ్డునుంచి రామారావుపల్లె వరకూ 400మొక్కలు నాటారు. ఈసందర్భంగా వెలుగు సీసీ అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించేందుకు బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానికులు మొక్కల పెంపకానికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్యారంపల్లె పంచాయతీ ఉప సర్పంచు రమేష్, సంఘమిత్ర పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

**కలికిరి:** పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం ఆయన కలికిరి ఆరోగ్య ఉపకేంద్రంలో మాట్లాడుతూ ఇళ్ల ఆవరణలో మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. దోమలు నివారించడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధులు సోకకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది శారద, మాధవి, వలీసాహెబ్ పాల్గొన్నారు. అలాగే కలికిరి ఉద్యానవన పాలిటెక్నిక్‌లో చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం స్థానిక మార్గదర్శి అభ్యుదయ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రచయిత వేంపల్లె అబ్దుల్‌ఖాదర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. సమావేశంలో ప్రిన్సిపాల్ బయన్న, మార్గదర్శి సంస్థ అధ్యక్షుడు శంకర్‌గిరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు కొత్తపేటలో టీడీపీ సమావేశం

**కల్లూరు:** పులిచెర్ల మండలం కొత్తపేటలో గురువారం సాయంత్రం టీడీపీ మండల సమావేశం నిర్వహించనునట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, కార్యదర్శి లోకేష్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## సినిమా గైడ్

| | |
|---|---|
| షకూర్ | లై |
| ఎస్వీ మహల్ | నక్షత్రం |
| ఎస్వీ డీలక్స్ | నేనే రాజు నేనే మంత్రి |
| అజంతా | జయ జానకి నాయక |

## ఆటోలపై పోలీసుల కొరడా

నగరి: నగరి పట్టణంలో బుధవారం పోలీసులు ఆటోలపై కొరడ ఝుళిపించారు. నగరి పట్టణ కేంద్రంగా వచ్చే ఆటోలను తనిఖీలు చేసి రికార్డులు, ఇన్సూరెన్సు లైసెన్సులు లేని ఆటోలను పోలీస్‌స్టేషన్ కు తరలించారు. అనంతరం పలు ఆటోలకు వెనుక వైపు డోర్లకు వెల్డింగ్ చేయించారు. నిబంధనలు పాటించని ఆటోలకు జరిమానా విధించారు. సీఐ మల్లికార్జునగుప్త, ఎస్ఐ విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.



## వేగంగా సాగుతున్న హౌసింగ్ పల్స్ సర్వే

సత్యవేడు: ఆర్థిక, సామాజిక పరిస్థితులను అంచనా వేసేందుకు నిర్వహించిన పల్స్ సర్వేలో ఇల్లు లేని వారి వివరాలు నమోదు చేశారు. దీని ఆధారంగా సత్యవేడు నియోజవర్గంలోని కేవీబీపురం, నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, బీఎన్‌కండ్రిగ మండలాల పరిధిలో 18,198మందికి గృహాలు అవసరమున్నట్లు అధికారులు తేల్చారు. గృహనిర్మాణ శాఖ అధికారులు ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో వారం నుంచి హౌసింగ్ పల్స్ సర్వే నిర్వహిస్తున్నారు. ఏడు మండలాల్లోని 69 పంచాయతీల్లో సర్వే పూర్తిచేశారు. ఈ పంచాయితీల పరిధిలో 6605 మంది వివరాలను పరిశీలించి 5156 మందిని పక్కాగృహాలకు అర్హులుగా గుర్తించినట్లు గృహనిర్మాణశాఖ డీఈ ధనంజయులు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో మంజూరు చేసిన పక్కాగృహాలకు బిల్లులను త్వరలో మంజూరు చేస్తామని డీఈ ధనంజయులు తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద నియోజవర్గంలోని ఏడుమండలాల్లో 810 గృహాలు మంజూరు కాగ 586 ఇళ్లు వివిధ దశల్లో ఆగిపోయాయన్నారు. లింటిల్ లెవల్‌లో 193, రూఫ్‌లెవల్‌ల్లో 407 గృహాలకు బిల్లులు అందక నిర్మాణాలు ఆగిపోయాయని ప్రస్తుతం వీటన్నిటికీ తలా రూ.25వేలు ఇస్తామని చెప్పారు.


లింటెల్ స్థాయిలో ఆగిన ఇందిరమ్మ ఇల్లు

## విద్యార్థి కుటుంబానికి ముద్దుకృష్ణమ పరామర్శ


ఆర్థిక సాయం అందిస్తున్న ముద్దుకృష్ణమ

విజయపురం: నిండ్ర మండలం ముత్తుకండ్రిగనుంచి స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనడానికి సైకిల్‌పై వస్తూ కారు ఢీకొని మృతి చెందిన విద్యార్థి అజయ్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.10 వేలు, ప్రమాదంలో గాయపడిన విద్యార్థినులు ప్రియ, జలజకు తలా రూ.వెయ్యి చొప్పున ఆర్థికసాయం చేశారు. ఎమ్మెల్సీ వెంట నిండ్ర మండల టీడీపీ అధ్యక్షుడు దశరథ రాజు, విజయపురం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం, రవిచంద్రారెడ్డి, తులసినాయుడు, ధనుంజయనాయుడు, రామచంద్రనాయుడు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా అరుణానదిలో ఇసుక తరలిస్తున్నారంటూ అందిన సమాచారం మేరకు ఎస్ఐ మునిస్వామి సిబ్బందితో దాడి చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి తహసీల్దార్ రేణుకమ్మకు అప్పగించారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు


డ్రైవర్లకు సూచనలిస్తున్న ఎస్ఐ

నాగలాపురం: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని నాగలాపురం ఎస్ఐ మునిస్వామి అన్నారు. బుధవారం పోలీస్ కార్యాలయ ఆవరణలో ట్రాక్టర్ యజమానులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. వాహనాలను మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారికి ఇచ్చి తద్వారా ఏవైనా ప్రమాదాలు జరిగితే డ్రైవర్లతో పాటూ యజమానులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేస్తామన్నారు. అలాగే మద్యం సేవించి, అధిక లోడుతో వాహనాలను నడపరాదని తెలిపారు.

## వేదనారాయణుడి సన్నిధిలో వైభవంగా ఉట్లోత్సవం


శ్రీకృష్ణుడి అలంకరణలో వేదనారాయణుడు

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేదనారాయణ స్వామి ఆలయంలో బుధవారం ఉట్లోత్సవం ఘనంగా నిర్వహించారు. గోకులాష్టమిని పురస్కరించుకొని ఉదయం ఆలయంలోని మూలవర్లు సహా పరివార దేవతలకు అభిషేకాలు చేశారు. ధూపదీప నైవేద్యాలు చేపట్టి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం ఆలయ రాజగోపురం ఎదుట ఉట్లోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీవేదనారాయణుడిని శ్రీకృష్ణుడిగా అలంకరించి మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ షరాబ్ ఉదయకుమార్, సిబ్బందులు పాల్గొన్నారు.



## విద్యా సామగ్రి వితరణ

విజయపురం: మండలంలోని కేవీపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ రీటా, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి కిషోర్, మహవీరపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య వితరణగా అందించిన బుధవారం విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణాచలం, పరుసురాం, మనోహర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణతో భూగర్భజలాల పెంపు


మాట్లాడుతున్న ఆత్మ పీడీ దొరసాని

పిచ్చాటూరు: పడే ప్రతి వర్షపు బొట్టును భూమిలో ఇంకింపజేస్తేనే భూగర్భజలాలు పెంపొందుతాయని ఆత్మ పీడీ దొరసాని తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానమంత్రి కృషి, సంచార యోజన పథకం ఆధ్వర్యంలో పిచ్చాటూరు, నాగలాపురం మండలాల రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్‌డ్యాంలు, నీటి గుంటలు, పంట సంజీవినిలను నిర్మించుకోవాలన్నారు. వరి, చెరకు, వేరుశనగలను శాస్త్రీయంగా సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త సునీత, ఏవో కోదండయ్య తదితరులు పాల్గొన్నారు.

16నాగలాపురం: మండల పరిధిలోని జం బుకేశ్వరపురానికి చెందిన లోకయ్యకు బుధ వారం రూ.40 వేల సీఎం సహాయ నిధి చెక్కును టీడీపీ మండల కార్యదర్శి భాస్కర్ అందించారు. లోకయ్య కొంతకాలంగా అనా రోగ్యంతో బాధ పడుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసు కోగా ఎమ్మెల్యే ఆదిత్య మంజూరు చే యిం చారు. ఎమ్మెల్యే బయట ప్రాం తంలో ఉండ డంతో చెక్కును భాస్కర్ అందించారు.

## భారీ వర్షం

### ఇళ్లలోకి నీరు ● ఇబ్బంది పడ్డ జనం


ఎస్టీకాలనీలోకి చొరబడిన నీరు

నగరి: నగరిలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత నాలుగు నెలల తరువాత ఇదే తొలి వర్షం. భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. స్థానిక ఓంశక్తి ఆలయంలోకి వర్షపునీరు చేరడంతో ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా ఎస్టీ కాలనీ వీధులన్నీ డ్రైనేజీ వర్షపునీటితో నిండిపోయాయి. ఇళ్లలోకి వర్షపునీరు చేరడంతో నివాసితులు ఇబ్బందులు పడ్డారు. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


ఓం శక్తి ఆలయంలోకి చేరిన నీటిని తోడుతున్న మహిళ

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

నిండ్ర: మండలంలోని కావనూరు దళితవాడలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న బాలాజీని ఘనంగా సత్కరించారు. ఆయన పాఠశాల, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కావనూరు ఎంపీటీసీ సభ్యురాలు శ్రీవల్లి అన్నారు. ఎంతబాబో నారాయణ, అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ వేడుకలు



నిండ్ర: మండలంలోని అత్తూరు, ఆరూరు, నెట్టేరి గ్రామాల్లోని రాధాకృష్ణుని ఆలయాల్లో శ్రీకృష్ణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా బుధవారం శ్రీకృష్ణుని అత్యంత వైభవంగా విశేష పూలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా యువత ఉట్లోత్సవం నిర్వహించారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామీణ తపాలా ఉద్యోగుల ధర్నా


పుత్తూరులో జీడీఎస్‌ల ధర్నా

పుత్తూరు: గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామీణ తపాలా ఉద్యోగులు(గ్రామీణ డాక్ సేవక్) డిమాండు చేశారు. జాతీయ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బుధవారం పుత్తూరు డివిజన్ కార్యాలయం వద్ద ఉద్యో గులు ధర్నా చేశారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి మా ట్లాడుతూ ఏఐజీడీఎస్ సూచించిన సవర జల సహ గ్రామీణ తపాలా ఉద్యోగుల కమిటీ రిపోర్టును అమలు చేయాలన్నారు. ఢిల్లీ ప్రిన్సిపల్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లను అమలు చేయాలన్నారు. టార్గెట్ పేరుతో జీడీఎస్ పరిష్కరించే వరకు గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, కార్యదర్శి నాగయ్య, కార్యవర్గ సభ్యులు మణి, కోశాధికారి వెంకట్రావు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: గ్రామీణ డాక్ సేవక్‌లు తమ న్యాయపరమైన కోర్కెలను తీర్చాలని బుధవారం పచ్చికాపల్లం పోస్టాఫీసు వద్ద ధర్నా చేశారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు వెదురుకుప్పం మండలంలో పచ్చికాపల్లం సబ్ పోస్టాఫీసు పరిధిలో ఉన్న గ్రామీణ డాక్ సేవక్‌లు తమ పోస్టాఫీసులను మూసివేసి, పచ్చికాపల్లంలో సబ్ పోస్టాఫీసును ముట్టడించి ధర్నా చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని చెప్పారు. ధర్నాలో సంఘ నాయకులు ఏసుప్రసాద్, జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.